# విద్యా కమిషన్‌లో విద్యావేత్తలేరీ ?



హైదారాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యా కమిషన్‌లో అనుభవమున్న విద్యావేత్తలు లేరని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. తెలంగాణ విద్యా కమిషన్‌లో స్కూల్ పిల్లలకు గానీ, కాలేజీ లేదా యూనివర్సిటీ స్థాయిలో బేసిక్ పాఠాలు చెప్పిన అనుభవం ఉన్న విద్యావేత్త ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదికపై హరీష్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. అసలు విద్యావేత్తలే లేని కమిటీని వేసి, వారితో విద్యా విధానంపై నివేదిక ఇప్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యా కమిషన్‌లో అసలైన విద్యావేత్తలు ఎక్కడ అని ప్రశ్నించారు. జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న ఇద్దరు ప్రొఫెసర్లు మినహా, ఎడ్యుకేషన్ లో పీహెచ్‌డీ చేసిన వాళ్లు కానీ, స్కూల్ సిలబస్ తయారీలో, కోర్ సైన్స్ స్జబెక్టుల్లో పట్టున్న వాళ్లు కానీ ఈ కమిటీలో ఒక్కరైనా లేరని పేర్కొన్నారు. ఈ కమిటీ చైర్మన్ ఒక రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అని పైగా ఆయనొక ఇంజనీర్ అని అన్నారు. ఆఫీసులు నడపడం వేరు. చదువులు చెప్పడం వేరు. పరిపాలనలో అనుభవం ఉన్నంత మాత్రాన. పిల్లల సైకాలజీ, పాఠాలు చెప్పే పద్ధతుల మీద పూర్తి అవగాహన ఉన్నట్టా. తెలంగాణ విద్యా భవిష్యత్తును మార్చేంత అర్హత, నైపుణ్యం ఈ కమిటీకి ఉందని మీరు నిజంగానే నమ్ముతున్నారా అంటూ ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యంత కీలకమైన విద్యా కమిషన్‌లో విద్యావేత్తలు, అనుభవం ఉన్న టీచర్లు, పిల్లల మనస్తత్వం తెలిసిన చైల్డ్ సైకాలజిస్టులు, స్జబెక్ట్ నిపుణులు లేకుండానే రాష్ట్రానికి ఏకంగా ఒక కొత్త విద్యా విధానాన్ని తయారు చేయొచ్చనే గొప్ప ఆలోచన మీకే దక్కుతుందని పేర్కొన్నారు.సిలబస్ ఎలా ఉండాలి, బోధనా పద్ధతులు ఎలా ఉండాలి అనేది గ్రౌండ్ లెవెల్లో పాఠాలు చెబుతున్న స్జబెక్ట్ ఎక్స్‌పర్ట్స్ కు తెలుస్తుంది కానీ.. అసలు ఆ సంబంధమే లేని అధికారులకు, వేరే రంగాల వారికి ఎలా తెలుస్తుందని నిలదీశారు. విద్యావ్యవస్థ మీద కనీస అవగాహన లేకుండా, అర్హత లేని వారితో ప్రయోగాలు చేయడం అంటే తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనని అన్నారు. విద్యాశాఖను ముఖ్యమంత్రి ఎంత నిర్లక్ష్యంగా గాలికి వదిలేశారో చెప్పడానికి ఈ కమిటీ ఏర్పాటే ఒక ఉదాహరణ అని విమర్శించారు. కొత్త విద్యా విధానం విషయంలో తెలంగాణలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు పారదర్శకతను కోరుకుంటున్నారని తెలిపారు. గడిచిన రెండేండ్లుగా విద్యాశాఖను గాలికి వదిలేసి, స్జబెక్ట్ తెలిసిన విద్యావేత్తలకు ఈ బాధ్యత అప్పగించకుండా, సంబంధం లేని వారితో కమిటీ వేసి కాలయాపన చేసి ఏం సాధించినట్లని ఆరోపించారు. వేసిన కమిటీ ఎంత గొప్పగా ఉంటే, వారిచ్చిన నివేదిక ఇంకెంత గొప్పగా ఉంటుందో అర్థమవుతున్నదని, విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించే నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.

# రచ్చకెక్కిన విజయ్ వ్యక్తిగత జీవితం



చెన్నై:తమిళ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్‌వ్యక్తిగత జీవితం చర్చనీయాంశంగా మారింది. ఆయన భార్య సంగీత సంచలన ఆరోపణలు చేశారు. ఐదేళ్ల కిందటే తాము మానసికంగా విడిపోయామని విజయ్ భార్య సంగీత అన్నారు. విజయ్‌కి ఓ నటితో వివాహేతర సంబంధం ఉందని ఆరోపించారు. ఆ నటితో విదేశాలకు, పార్టీలకు విజయ్ వెళ్తారని చెప్పుకొచ్చారు. విజయ్ తనను వేధింపులకు గురి చేస్తున్నారని.. ఇది ఇలాగే కొనసాగితే ఆ నటి పేరు బయటపెడతానంటూ సంగీత హెచ్చరించారు. వివాహేతర సంబంధం ఓ ద్రోహమని సంగీత ఫైర్ అయ్యారు. విజయ్ వివాహేతర సంబంధం గురించి 2021లో తెలిసిందని అన్నారు. ఆ నటితో సంబంధం తెంచుకుంటానని విజయ్ తనతో చెప్పారని ప్రస్తావించారు. మాట తప్పి ఆ సంబంధాన్ని కొనసాగిస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పదేపదే తమ మధ్య విభేదాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఆ నటికి మద్దతుగా విజయ్ మాట్లాడుతూ వచ్చారని.. ఆయన నిర్లక్ష్యం కారణంగా తాను ఒంటరినయ్యానని సంగీత పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన భార్య సంగీత చెంగల్‌పట్టు కుటుంబ న్యాయస్థానంలో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారం తమిళనాడు రాజకీయ, సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివాహ జీవితం సజావుగా కొనసాగడం లేదని, వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. న్యాయస్థానం ఈ పిటిషన్‌ను స్వీకరించగా.. ఏప్రిల్ 20వ తేదీన కోర్టుకు హాజరుకావాలని విజయ్‌కు నోటీసులు జారీ చేసింది.


విజయ్, సంగీత వివాహం 1999లో జరిగింది. సంగీత లండన్‌కు చెందిన తమిళ కుటుంబానికి చెందినవారు. విజయ్ నటుడిగా ఎదుగుతున్న సమయంలో ఆయన అభిమానిగా సంగీత పరిచయం అయ్యారు. ఆ పరిచయం ప్రేమగా మారింది. కుటుంబ సభ్యుల సమ్మతితో వీరిద్దరూ పెళ్లి చేసుకున్నారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, వివాహమైన కొంతకాలం తర్వాతే ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు ప్రారంభమైనట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా వీరిద్దరూ వేర్వేరుగా జీవిస్తున్నారని సినీవర్గాల్లో ప్రచారం ఉంది. ప్రత్యేకంగా విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత వ్యక్తిగత జీవితంలో మార్పులు వచ్చాయని కొందరు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య విభేదాలు మరింత పెరిగినట్లు తెలుస్తోంది. ఇప్పుడు సంగీత విడాకులు కోరుతూ పిటిషన్ వేయడంతో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. విజయ్, త్రిషకు మధ్య సంబంధం ఉందంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల తమిళనాడుకు చెందిన కొందరు రాజకీయ నేతలు సైతం ఇవే కామెంట్స్ చేశారు. విజయ్ త్రిష ఇంటిని విడిచి ప్రజల్లోకి రావాలంటూ బీజేపీ నాయకుడు నయినర్ నాగేంద్రన్ కామెంట్ చేశారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు తమిళనాట పెద్ద వివాదానికి దారి తీశాయి. ఈ వ్యాఖ్యలపై త్రిష తీవ్రంగా స్పందించడం.. ఆ తర్వాత నాగేంద్రన్ క్షమాపణలు చెప్పడంతో వివాదం కాస్త సద్దుమణిగింది. ఇంతలో సంగీత విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించడంతో.. విజయ్ – త్రిష రిలేషన్ ఆరోపణలకు మరింత బలం చేకూరినట్లయ్యింది. విజయ్ ఇటీవలే రాజకీయాల్లోకి ప్రవేశించి తమిళగ వెట్రి కళగం పార్టీని స్థాపించారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకుని ఆయన రాజకీయ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఈ సమయంలో వ్యక్తిగత జీవితంలో ఇలాంటి పరిణామం చోటుచేసుకోవడం ఆయన రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందా అనే చర్చ జరుగుతోంది. అయితే, విజయ్ అభిమానులు మాత్రం ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. విజయ్ తమిళ సినీ పరిశ్రమలో అత్యంత ప్రజాదరణ పొందిన నటుల్లో ఒకరు. ఆయన వ్యక్తిగత జీవితంపై వచ్చిన ఈ వార్త అభిమానులను కలవరపరిచింది. సోషల్ మీడియాలో అభిమానులు తమ స్పందనలు తెలియజేస్తున్నారు. ది

# జూబ్లీహిల్స్ ఫ్లై ఓవర్ పనులు ప్రారభం



హైదరాబాద్‌బంజారాహిల్స్ రోడ్ నెంబర్–2లో పార్క్ హయత్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నిర్మాణ పనులని మేఘా నిర్మాణ సంస్థ ప్రారంభించింది. వంతెన నిర్మాణ పనులు ప్రారంభమైన ప్రాంతాన్ని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పరిశీలించారు. సీపీ సజ్జనార్‌తో పాటు ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. నిర్మాణ పనులు ప్రారంభమైన సందర్భంగా శుక్రవారం నుంచి పలుమార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. ఇందులో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఏడు ఏడుఫ్లై ఓవర్ అండర్ పాసుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ రోజు పనులు మొదలయ్యాయని పేర్కొన్నారు. ఇవాళ నుంచి నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. ఇప్పటికే వాహనదారులకు పలు సూచనలు చేశామని అన్నారు. రెండు సంవత్సరాల్లో నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్లాన్ చేశామని తెలిపారు. నిర్మాణ సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా లాన్ చేశామని చెప్పుకొచ్చారు. వర్ నిర్మాణ సమయంలో ప్రజలు సహకరించాలని కోరారు. వివిధ ప్రాంతాల్లో నిర్మాణ పనులు దశల వారీగా జరుగుతాయని వెల్లడించారు. రాత్రి వేళ ఎక్కువగా పనులు చేయాలని నిర్మాణ సంస్థలను కోరామని అన్నారు. బేస్‌మెంట్ పూర్తి అయితే తర్వాత ట్రాఫిక్ ఆంక్షలు సవరించే అవకాశం ఉంటుందని తెలిపారు. 7 అండర్ పాసులు, ఫ్లై ఓవర్ ఓవర్లు అందుబాటులోకి వస్తే ఆయా రోడ్లు సిగ్నల్ ఫ్రీగా మారుతాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బీఆర్ పార్కు చుట్టూ 7 ఫ్లై ఓవర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణం ప్రారంభమైందని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ తెలిపారు. ఈ సందర్భంగా జోయల్ డేవిస్ మాట్లాడుతూ నిర్మాణ పనులను దృష్టిలో ఉంచుకొని వాహనదారులకు ట్రాఫిక్ అడ్వైజరీ జారీ చేశామని అన్నారు. పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు వెళ్లే వాహనాలు శ్రీనగర్ కాలనీ, ఇంద్రానగర్ బస్తీ మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వెళ్లాలని జోయల్ డేవిస్ సూచించారు. మాసబ్ ట్యాంక్ నుంచి కేబీఆర్ పార్కు మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వెళ్లే వాహనాలు రోడ్ నెంబర్– 45 మీదుగా వెళ్లాలని అన్నారు. రెండున్నర నెలలపాటు బంజారాహిల్స్ రోడ్ నెంబర్–2లో పిల్లర్స్ పనులు కొనసాగుతాయిని వివరించారు. రెండున్నర నెలలపాటు కొంత ట్రాఫిక్ సమస్య ఉంటుందని.. పరిస్థితులను బట్టి ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు. పీక్ అవర్స్‌లో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని తెలిపారు. నిర్మాణ పనులు ప్రారంభమైనందున వాహనదారులు పోలీసులకు సహకరించాలని జోయల్ డేవిస్ కోరారు.

# అగ్రిటెక్ ద్వారా వ్యవసాయాభివృద్ధి



అమరావతి:జగన్ హయాంలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవర ఆరోపణలు చేశారు. వ్యవసాయంలో జాతీయ జీడీపీలో ఏపీకి పదిశాతం వాటా ఉందని ప్రస్తావించారు. శుక్రవారం వ్యవసాయ రంగం బడ్జెట్‌పై అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడారు. పంచసూత్రాలు, అగ్రిటెక్ ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని తెలిపారు. డిమాండ్ ఉన్న పంటలను పండించేలా రైతులకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఉద్యాన పంటల్లో రాయలసీమను ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాయలసీమలో ఉద్యానపంటల దిగుబడుల్ని నాలుగు వందల మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి వెయ్యి మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచసూత్రాల ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని, కృత్రిమమేధ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని తెలిపారు. రైతు ఆత్మహత్యలు జరగకుండా.. చర్యలు చేపట్టామని ప్రకటించారు. ప్రకృతి సేద్యం వైపు 40 లక్షల మందిని మళ్లించాలనేది మా లక్ష్యం. ప్రస్తుతం ఉద్యాన పంటల కేంద్రంగా రాయలసీమ ఉంది. రాయలసీమలోని 20 లక్షల హెక్టార్ల ఉద్యానపంటల్ని 40లక్షల హెక్టార్లకు పెంచుతాం. దిగుబడులను వెయ్యి మిలియన్ టన్నులకు పెంచుతాం. రూ.30వేల కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టు ప్రారంభిస్తాం. మౌలిక వసతులకు రూ.70వేల కోట్లు ఖర్చు చేస్తాం. రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చేస్తాం. భూగర్భ జలాలు పెంచి నీటి నిర్వహణ సమర్థంగా చేపట్టాలి. రైతులు కూడా ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలి. అందరికీ ఇళ్లు ఇవ్వాలనేదే ప్రభుత్వ ఆలోచన. ఈ ఏడాది ఉగాదికి ముందే 3 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తాం. ఈ ఏడాది చివరినాటికి 10.6 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయిస్తాం అన్నారు. వైకాపా హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోంది. హౌసింగ్‌లో అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవు. ఇళ్ల నిర్మాణాలకు కేంద్రం కూడా నిధులు ఇస్తోంది. ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు వివరాలు సేకరించాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఇళ్ల నిర్మాణానికి అదనపు ఆర్థిక సాయం చేస్తాం. ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు భద్రత, భరోసా కల్పిస్తాం. 2019కి ముందు కట్టిన ఇళ్లను గత ప్రభుత్వం కక్షగట్టి ఆపేసింది. గత ప్రభుత్వం ఆపేసిన ఇళ్లనూ త్వరలోనే పూర్తి చేసి ఇస్తాం. 2029లోగా అందరికీ ఇంటి స్థలాలూ, ఇళ్లు ఇస్తామని హామీ ఇస్తున్నా' అని చంద్రబాబు అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించటం ద్వారా పంటలకు మంచి ధర లభిస్తుందని సీఎం చంద్రబాబు వివరించారు. ప్రతి ఏడాది రూ.13,722కోట్లను వ్యవసాయంలో ఉచిత విద్యుత్‌కు ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. భూసారం పెంచేందుకు సూక్ష్మ పోషకాలను రైతన్నలకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వైసీపీ హయాంలో అన్నదాత సుఖీభవం కింద రూ.7వేలు ఇస్తే... కూటమి ప్రభుత్వంలో రూ.14వేలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. రైతు భరోసా పేరు చెప్పి జగన్ హయాంలో ప్రభుత్వం నుంచి వచ్చే మిగతా ప్రోత్సాహకాలూ కూడా ఆపివేసిందని ఆగ్రహించారు. ధాన్యం కొనుగోళ్లకు రూ.10వేల కోట్లకు పైగా అన్నదాతలకు ఇచ్చామని చెప్పుకొచ్చారు. రూ.1,670 కోట్ల ధాన్యం బకాయిలు తాము చెల్లించామని స్పష్టం చేశారు. రైతన్నలు ఆత్మహత్యలు చేసుకోకుండా చర్యలు చేపట్టామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అన్నదాతల ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకుని సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. కృత్రిమ మేథ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని వివరించారు. కృత్రిమ మేథ అందించే వ్యవసాయ శాస్త్రవేత్తలను రైతుల కోసం నియమిస్తామని తెలిపారు. 8వేలకు పైగా గ్రామాల్లో 15లక్షల మంది రైతన్నలు ప్రకృతి

సేద్యం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. 40లక్షల మంది అన్నదాతలను ప్రకృతి సేద్యం వైపు మళ్లించాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. రాయలసీమ ఉద్యాన పంటలకు కేంద్రంగా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం ఉన్న 20లక్షల హెక్టార్లనూ.. 40లక్షల హెక్టార్లకు పెంచుతామని వివరించారు. ఉద్యాన పంటల దిగుబడులను 400మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి 1000 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామని తెలిపారు. రూ.30వేల కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. మౌలిక వసతుల కోసం రూ.70వేల కోట్లు ఖర్చు చేస్తామని, లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# న్యాయవ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం నిలబడింది



హైదరాబాద్:న్యాయవ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత అన్నారు. తను నిందితురాలిగా ఉన్న ఢిల్లీ మద్యం కేసును కోర్టు కొట్టివేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. నేను కడిగిన ముత్యంలా బయటికి వస్తానని తెలంగాణ ప్రజలకు మొదట్నుంచి చెబుతున్నాను. అలాగే వచ్చాను. ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని ఎన్నోసార్లు చెప్పాను. అదే నిజమైంది. దీంతో నేను, నా కుటుంబం కొన్ని నెలలపాటు క్షోభ అనుభవించాం. విపక్షాలను వేధించేందుకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారు. కోర్టు తీర్పు రాకుండానే నాపై కొందరు అనుచితంగా మాట్లాడారు. కష్ట సమయంలో అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాను అని కవిత అన్నారు. కోర్టు తీర్పు వెలువడిన అనంతరం 'సత్యమేవ జయతే' అని 'ఎక్స్'లో ఆమె పోస్ట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చీట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్. అరవింద్ కేజీవ్రాల్, సిసోడియాతో పాటు కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది. లిక్కర్ కేసులో ఐదు నెలల పాటు కవిత జైల్లో ఉన్నారు. లిక్కర్ కేసులో కోర్టు తీర్పుపై కవిత స్పందించారు. కవిత మాట్లాడుతూ.. నిజం గెలిచింది.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వచ్చా.. నా తల్లిదండ్రులు, అత్తామామలు మాకు అండగా నిలిచారు.. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని టా÷–గ్గ్÷ట్ చేయడానికే ఈ కేసు పెట్టారు.. నన్ను మూడేళ్ల పాటు నానా మాటలు అన్నారు.. సోషల్ మీడియాలో ట్రోల్స్ చేశారు.. రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని నిరూపితమైంది.. నాకు అండగా నిలిచిన వారిని మరిచిపోను అంటూ కవిత భావోద్వేగానికి గురైంది.

# రెండేళ్ల తరవాత మరోమారు వివేకా హత్యకేసు విచారణ

కడప:మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో రెండేళ్ల తర్వాత సీబీఐ మరోసారి విచారణ చేపట్టింది. ఈ కేసులో నిందితులు సునీల్ యాదవ్ సోదరుడు కిరణ్‌కుమార్, భరత్‌కుమార్ యాదవ్ సోదరుడు మహేంద్ర యాదవ్‌ను విచారణకు రావాల్సిందిగా ఇప్పటికే నోటీసులు ఇచ్చింది. తాజాగా కడప జిల్లా పులివెందుల పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న సీబీఐ అధికారులు వారిని విచారించనున్నారు. మహేంద్ర యాదవ్ విచారణకు హాజరు కాగా.. కిరణ్ యాదవ్ సాయంత్రం 4 గంటలకు విచారణకు రానున్నట్లు తెలుస్తోంది. మరోవైపు సుప్రీం కోర్టు సూచనల మేరకు కిరణ్ యాదవ్– అర్జున్‌రెడ్డి మధ్య జరిగిన కాల్ డేటాపై సీబీఐ విచారణ చేయనుంది. వివేకా హత్య జరిగిన రోజు తెల్లవారుజామున 1.42 గంటలకే అర్జున్ రెడ్డికి కిరణ్ యాదవ్ వాట్సాప్ కాల్ చేశాడు. వీరిద్దరి ఫోన్ సంభాషణపై సీబీఐ అధికారులు విచారణ చేయనున్నారు. ఈ నెల 20న హైదరాబాద్‌లో వీరిద్దర్నీ సీబీఐ అధికారులు ప్రశ్నించారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా..నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే




హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెద్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెద్దులుగా మారాయని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, ప్లలె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు.ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మా పెళ్లి విందుకు రండి

## మోడీ అమిత్‌షాలను ఆహ్వానించిన విరోషా జంట



న్యూఢిల్లీ: గురువారం పెళ్లి చేసుకున్న హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక మందన్న రిసెప్షన్ ఏర్పాట్లలో ఉన్నారు. గురువారం ఉదయం 10.10 గంటలకు మూడు ముళ్ల బంధంతో ఇద్దరూ ఒక్కటయ్యారు. ఉదయ్‌పూర్‌లోని ఐటీసీ మెమెంటోస్‌లో వీరి పెళ్లి జరిగింది. ఉదయం తెలుగు సంప్రదాయం ప్రకారం.. సాయంత్రం కొడవ సంప్రదాయం ప్రకారం పెళ్లి జరిగింది. ఈ పెళ్లికి అతి కొద్ది మంది బంధుమిత్రులను మాత్రమే ఆహ్వానించారు. మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో చాలా గ్రాండ్‌గా రిసెప్షన్ నిర్వహించనున్నారు. రిసెప్షన్‌కు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. విజయ్, రష్మికలు శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. మార్చి 4వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న రిసెప్షన్‌కు రావాలని ప్రధానికి ప్రత్యేక ఆహ్వానం అందించారు. అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కలిశారు. పెళ్లి రిసెప్షన్‌కు రావాలని అహ్వానించారు. ఈ సందర్భంగా ఇన్విటేషన్‌తో పాటు వినాయకుడి విగ్రహాన్ని కూడా ఆయనకు అందించారు. విజయ్, రష్మికల జంట ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షాను కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# నటుడు సంజయ్‌దత్‌తో లోకేశ్ భేటీ



అమరావతి:ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ బాలీవుడ్ ప్రముఖ నటుడు సంజయ్ దత్‌ను శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ విషయాన్ని లోకేశ్ సోషల్ మీడియా వేదిక ఎక్స్ ద్వారా వెల్లడించారు. సంజయ్ దత్‌ను కలవడం ఆనందంగా ఉందని, ఏపీలో సినిమా రంగ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలిపారు. తన పాదయాత్ర సందర్భంగా రూపొందించిన పుస్తకాన్ని సంజయ్‌కు అందచేశారు.

# వరంగల్ ఆస్పత్రి నిర్మాణంలో నిర్లక్ష్యం

హైదరాబాద్: వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనుల్లో జాప్యంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ప్రజారోగ్యంపై ఎందుకంత నిర్లక్ష్య ధోరణి అని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. 2021 జూన్ 21వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్‌లో దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. 24 అంతస్తులతో రెండు వేలకు పైగా పడకల సామర్థ్యంతో పలు జిల్లాల ప్రజలకు సేవలు అందించేలా ఈ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి రూపకల్పన చేశామని తెలిపారు. రెండేళ్లలో 75 శాతం నిర్మాణ పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. 2023 వరకు కూడా ఈ ప్రాజెక్టు వేగంగా సాగిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే

పనులు నెమ్మదించాయని చెప్పారు. కావాలనే ఈ ఆస్పత్రి నిర్మాణ పనులను ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
జాతీయం-అంతర్జాతీయం

## లక్ష్య అకాడమీ లో క్రీడాకారుల ఎంపిక పోటీలు

**కే వి కే ఇండోర్ స్టేడియం కోచ్ రమణ**

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ పట్టణంలోని లక్ష్య స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి కర్నూలు జిల్లా సెక్రెటరీ మధు ఈశ్వరి, లక్ష్య అకాడమీ నిర్వాహకులు, కేవీకే ఇండోర్ స్టేడియం కోచ్ రమణ లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జిల్లాస్థాయి ( సీనియర్ మెన్) టెన్నిస్ బాల్ క్రికెట్ ఎంపిక పోటీలుస్థానిక ఆళ్లగడ్డ పట్టణంలోని లక్ష్య స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ వారి ( సీనియర్ మెన్ ) టెన్నిస్ బాల్ క్రికెట్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు అతెలిపారు. 1-03-2026 ఆదివారం ఉదయం 9 గంటలకు ఆళ్లగడ్డ పట్టణంలోని కె.వి.కె ఇండోర్ స్టేడియం ఆవరణంలో లక్ష్య స్పోర్ట్స్ అకాడమీ క్రికెట్ నెట్స్ లో పోటీలు నిర్వహిస్తారని ఈ ఎంపిక పోటీలలో అర్హత సాధించిన వారు మార్చి 7. 8 తేదీలలో ప్రకాశం జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. సంప్రదించవలసిన నెంబర్ కోచ్ వెంకటరమణ చీxూ 9441606090.9885560001

## శనివారం సిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించనున్న గుట్టపల్లి సాయి ప్రసాద్??



అమరావతి,:-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయి ప్రసాద్ శనివారం ఏపి సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు.రాష్ట్ర ప్రభుత్వం గత నవంబరు 29వ తేదీన జిఓఆర్టి సంఖ్య 2230 ద్వారా ప్రస్తుత సిఎస్ విజయానంద్ పదవీ కాలాన్ని మూడు మాసాలు అనగా ఈనెల 28వ తేదీ వరకూ పొడిగిస్తూ తదుపరి సిఎస్ గా ప్రస్తుతం జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా మరియు ఇఓ స్పెషల్ సిఎస్ టు సియంగా ఉన్న సాయి ప్రసాద్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఆమేరకు శనివారం ఉ.11.33 గం.లకు ఏపి సచివాలయంలో సాయి ప్రసాద్ నూతన సిఎస్ గా పదవీ బాధ్యతలు చేపడతారు.

1991 ఐఏఎస్ బ్యాచ్ ఏపి క్యాడర్ కు చెందిన సాయి ప్రసాద్ ఎంటెక్ పట్టభద్రులు కాగా 1991 సెప్టెంబరు 15న ఐఏఎస్ కు ఎంపికై 1992 జూన్ నుండి 1993 మే వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వరంగల్ అసిస్టెంట్ కలెక్టర్ గా పని చేశారు.అనంతరం 1993 సెప్టెంబరు నుండి 1995 ఏప్రిల్ వరకు పాడేరు అసిస్టెంట్ కలెక్టర్ గా,1995 ఆగస్టు నుండి 1997 మార్చి వరకు గుంటూరు మున్సిపల్ కమీషనర్ గా పని చేశారు.అనంతరం 1997 మే నుండి 1998 ఆగస్టు వరకు కడప జాయింట్ కలెక్టర్ గా,2000 జూలై నుండి 2003 జూన్ వరకూ కర్నూల్ కలెక్టర్ గా, 2003 జూన్ నుండి 2003 అక్టోబరు వరకు చిత్తూరు జిల్లా కలెక్టర్ గాప పనిచేశారు.2003 అక్టోబరు నుండి 2004 ఆగస్టు వరకు ఏపి ట్రాన్సుకో జెఎండిగా,2004 ఆగస్టు నుండి 2006 మే వరకు ఇపిడిపిసిఎల్ సిఎండిగా,2006 మే నుండి 2010 ఫిబ్రవరి వరకు ఏపి సిపిడిసిఎల్ సిఎండిగా పని చేశారు.2010 ఫిబ్రవరి నుండి 2011 అక్టోబరు వరకు ఏపి హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ గా పని చేశారు.

అనంతరం 2011 అక్టోబరు నుండి 2014 జూన్ వరకు కేంద్ర ప్రభుత్వ ఇంధన శాఖ సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు.తదుపరి 2014 జూన్ నుండి 2016 ఫిబ్రవరి వరకు సియం కార్యదర్శిగా, 2016 ఫిబ్రవరి నుండి 2019 మే వరకు సియం ముఖ్య కార్యదర్శిగా పని చేశారు. తదుపరి 2020 జనవరి నుండి 2022 ఫిబ్రవరి వరకు ఏపి సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ కు సిఎండి గాను మరియు ఇంధన శాఖ ఎక్స్ అఫిషియో ప్రిన్సిపల్ సెక్రెటరీగాను పని చేశారు.అనంతరం 2022 ఫిబ్రవరి నుండి 2024 జూన్ వరకు సిసిఎల్ఏగా పనిచేశారు. తదుపరి 2024 జూన్ నుండి 2025 జనవరి జలవరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ 2025 జనవరి నుండి అదే హోదాలో పనిచేస్తూ సిఎం ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగాను పని చేస్తున్నసాయి ప్రసాద్ శనివారం నూతన సిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైసిపి యువ నాయకులు హరి నారాయణ.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**



మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని వైసిపి యువ నాయకులు టి లింగం దిన్నె హరి నారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. కడప జిల్లాలోని పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కలిసి పార్టీ కార్యకలాపాల గురించి వివరించారు. ఆయన వెంట వైసిపి కార్యకర్తలు ఉన్నారు.

## లడ్డూ వివాదంలో బిజెపి పాత్ర ఏమిటి...!?



వైకాపా పాలనలో కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి పవిత్ర ప్రసాదమైన లడ్డూలో జంతు కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరోపించారు. ఈ ఆరోపణలు దేశంతో, ప్రపంచంలోని శ్రీవారి భక్తులను కలిచివేసింది. ఐదేళ్ల జగన్ పాలనలో అన్ని వ్యవస్థలను ధ్వంసం చేశారని, చివరకు వేంకటేశ్వరస్వామి ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారని, ఇది అత్యంత దురదృష్టకరమైన విషయమని శ్రీవారి భక్తులు ఆవేదనతో పాటు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రెండేళ్ల నుంచి సాగుతోన్న ఈ వివాదంలో ఇటు టిడిపి, అటు వైకాపా తమ తమ వాదనలను వినిపిస్తున్నాయి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సిట్‌తో దర్యాప్తు చేయించాలని భావిస్తే..ప్రతిపక్ష వైకాపా సుప్రీంకోర్టుకు వెళ్లింది. అయితే సుప్రీం నేరుగా తామే దర్యాప్తు పర్యవేక్షిస్తూ సీబీఐ విచారణను చేయిస్తోంది. దీనిపై విచారణ సంస్థ తన ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. ఈ ఛార్జిషీట్‌లో ప్రసాదంలో కల్తీ జరిగిన మాట నిజమేనని, అయితే..ప్రసాదంలో జంతు కొవ్వు కలిసిందనే దానిపై నిర్ధారణ చేయలేదు. జంతుకొవ్వు నమూనాలు ఉండే అవకాశాలు కొంచెం తక్కువగా ఉండే అవకాశం ఉందని, అంతమాత్రానా జంతు కొవ్వు కలవలేదని చెప్పలేమని వ్యాఖ్యానించింది. అయితే..దీన్ని ఆసరాగా తీసుకుని వైకాపా రెచ్చిపోయింది. శ్రీవారి ప్రసాదంలో జంతు కొవ్వు కలవలేదని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు భక్తుల మనోభావాలను దెబ్బ తీశారని, ఆయన వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తోంది. దీనిపై అటు టిడిపి, ఇటు వైకాపా హోరా హోరిగా తలపడుతున్నాయి. ఈ విషయంలోనే వైకాపా నేత అంబటిరాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఉద్దేశిస్తూ అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారు. దీనికి టిడిపి శ్రేణులు గట్టిగా కౌంటర్ ఇచ్చాయి. గుంటూరుకు చెందిన టిడిపి నేతలు ఆయన ఇంటిపై దాడిచేసి తమ నిరసనను తెలియచేశారు. తరువాత ఆయన చేసిన వ్యాఖ్యలకు పోలీసులు ఆయనను అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఈ వివాదంపై రాష్ట్రం మొత్తం ఆందోళన నెలకొంది. పవిత్రమైన లడ్డూలో కల్తీ జరిగిందనేది నిజమే అయినా..వైకాపా చేస్తోన్న ఎదురుదాడి అటు టిడిపితో పాటు, ఇటు ప్రజలనూ నివ్వెరపోయేలా చేస్తోంది. ఇంత అరాచకమా...? కల్తీ నిజమే అంటూ..అప్పట్లో టీటీడీ ఛైర్మన్‌గా పనిచేసిన జగన్ స్వంత బాబాయి వై.వి.సుబ్బారెడ్డి ఒప్పుకున్నా..వైకాపా చేస్తోన్న రాజకీయం నభూతోనభవిష్యత్తు అన్నట్లుంది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లతో పాటు, క్యాబినెట్ మంత్రులు, ఇతర టిడిపినాయకులు పదే పదే వివరణతో పాటు, వైకాపా అరాచకాలను ఎండగడుతున్నారు. వీరి మధ్య ఇలాంటి పోరు జరుగుతుంటే..హిందూత్వానికి తామే ప్రతినిధులమని చెప్పుకునే బిజెపి నేతలు మాత్రం ఎక్కడా నోరెత్తడం లేదు. రాష్ట్ర బిజెపి నేతలు కానీ, కేంద్ర బిజెపి నేతలు కానీ ఈ విషయంలో పెద్దగా జోక్యం చేసుకోవడం లేదు. హిందూత్వ దేశ కోసం, అఖండ భారతం కోసం ఏమైనా చేస్తామని చెప్పుకునే బిజెపి పెద్దలు ఎందుకో శ్రీవారి లడ్డూ కల్తీ విషయంలో కప్పదాటు వైఖరిని అవలంభిస్తున్నారు. ఇదంతా తమకు సన్నిహితుడైన జగన్మోహన్‌రెడ్డిని కాపాడుకునేందుకే అన్న విమర్శలు ఉన్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, కూటమిలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తోంది. ఎందుకు బిజెపి ఈ విషయంలో మౌనంగా ఉంటోంది..? అదే విధంగా అప్పట్లో కల్తీకి కారణమైన కొందరు అధికారులను రక్షిస్తోందన్న ఆరోపణలు వస్తున్నా..స్పందించడం లేదు. అప్పట్లో టీటీడీ ఈఓలుగా పనిచేసిన ధర్మారెడ్డి, అనిల్‌కుమార్ సింఘాల్‌ను బిజెపి పెద్దలే కాపాడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కల్తీ జరుగుతుంటే చోద్యం చూసిన అనిల్‌కుమార్ సింఘాల్‌కు మళ్లీ టీటీడీ ఈఓ పోస్టును బిజెపి పెద్దలే సిఫార్సు చేశారనే విమర్శలూ ఉన్నాయి. అయితే..సుప్రీంకోర్టు జోక్యంతో ఆయనను ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం అక్కడి నుంచి తప్పించింది. ఒకవైపు ఈ విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని కాపాడుతోందన్న విమర్శలు వస్తున్నా..మరోవైపు కల్తీ లడ్డూ వ్యవహారంలో వైకాపాపై ఎటువంటి దాడి చేయడం లేదు. ఆ విషయంతో తమకు సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తోంది. అంతా టిడిపి, వైకాపాల అంతర్గత విషయమన్నట్లు బిజెపి వ్యవహరిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. రాష్ట్ర బిజెపి నాయకుల్లో కీలకమైన నాయకులు కూడా ఈ విషయంలో అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మాధవ్ ముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశానికి హాజరై మమ అనిపించారు. బిజెపిలో కీలకంగా చెప్పుకునే ఏ నాయకుడూ ఈ విషయంలో కీలకంగా వ్యవహరించడం లేదు. బిజెపికి అనబందంగా ఉంటే ఆర్ఎస్ఎస్, ఇతర హిందూ సంస్థలు, స్వామీజీలు, మఠాలు, ఇతర ముఖ్యమైన సంస్థలూ పెద్దగా స్పందించడం లేదు. ఏదో నామ్‌కే వాస్తేగా..ఒకటి రెండు ఖండనలు ఇచ్చి చేతులు దులిపేసుకుంటు న్నాయి. మరో ఆసక్తికరమైన

విషయం ఏమిటంటే..బిజెపి నాయకుడిగా చెప్పుకునే సుబ్రహ్మణ్యస్వామి ఆశ్చర్యకరంగా వైకాపాను సమర్థిస్తూ సుప్రీంకోర్టులో కేసులు వేస్తున్నారు. ఈయన బిజెపి నాయకుడా..కాదా

..అనేది పక్కన పెడితే..శ్రీవారి పవిత్రమైన లడ్డూ విషయంలో..ఆయన చేస్తోన్న అతి శ్రీవారి భక్తులకు ఆగ్రహాన్ని తెప్పిస్తోంది.

జగన్‌ను రక్షించడానికి ఆయన ఎంత దూరమైనా వెళతారని, గతంలో కూడా ఆయన అలానే వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. మొత్తం మీద..లడ్డూ కల్తీ వివాదంలో బిజెపి అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తోందన్న విమర్శలు శ్రీవారి భక్తులతో పాటు, సామాన్య ప్రజల్లోనూ వ్యక్తం అవుతున్నాయి.

## షేక్షావలి షాషావలి దర్శించుకున్న టిడిపి ప్రధాన కార్యదర్శి గోవింద్ గౌడ

**హోళగుంద ఉదయం న్యూస్**



మండల పరిధిలో శుక్రవారం రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాలను దర్శించుకున్న టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి .గోవిందు గౌడ్ టీడీపీ సీనియర్ నాయకులు రాజేంద్ర ప్రసాద్ .ఈ సందర్భంగా టిడిపి ప్రధాన కార్యదర్శి గోవింద్ గౌడ్ మాట్లాడుతూ దర్గాలో ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సర్వమత సౌభ్రాతృత్వానికి ఈ దర్గాలు నిలయాలని కొనియాడారు.రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ప్రార్థించారు.భక్తిభావంతో నిర్వహించిన ఈ పర్యటనలో టీడీపీ కార్యకర్తలు మోయిన్ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు అధ్యక్షులు మోయిన్ దర్గా నిర్వాహకులు షా పిర్ ఖాన్ బంధప్ప అభిమానులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మూలే రామేశ్వర్ రెడ్డి...

**కొలిమిగుండ్ల ఫిబ్రవరి 27 (ఉదయం న్యూస్):**




అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలంలోని అశ్వత్థం నారాయణస్వామి క్షేత్రంలో శుక్రవారం కొలిమిగుండ్ల మండలం గోరుమాను పల్లి గ్రామానికి చెందిన ఎంపలాకు రమేష్ యాదవ్ ధనలక్ష్మి దంపతుల కుమార్తె అనూష, శివ నారాయణ నూతన వధూవరులను కొలిమిగుండ్ల టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రీ సర్వే పూర్తయిన ఎన్నాళ్ళు వేచి చూడాలి?

గత ప్రభుత్వ హాయంలో 2023 సంవత్సరంలో హోలాగుంద ఉదయం న్యూస్ మండలం పరిధిలో గజ్జహల్లి గ్రామం లో ప్రభుత్వం వారు భూములు రీ సర్వే చేసి ఉన్నారు. అయితే రీ సర్వే చేసిన రెవెన్యూ అధికారులు పూర్తిగా రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విచ్చలవిడిగా సర్వే కొలతలు చేసి సర్వే కొలతలు వేసి అనేక అవకతవకలకు పాల్పడినారని గజ్జహల్లి గ్రామ ప్రజలు శుక్రవారం ఆరోపించారు. రైతులు ప్రస్తుతం రైతులు రీ సర్వే నిర్వహించిన తర్వాత పూర్తికాకుండానే కొంతమంది సర్వే అధికారులు గ్రామం నందు మధ్య దళారులతో చేతులు కలిపి ఇష్టానుసారంగా రైతులను నట్టేట ముంచారు. ప్రస్తుతం రైతులు బ్యాంకు లోన్లు ఇతర ఆర్థిక సమస్యల కోసం, భూ కొనుగోలు, అమ్మకాలకు చేయాలనుకున్న ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రస్తుతం వెళ్లి ఇంకా ఎంత ఇంకా రెవెన్యూ రికార్డుల ప్రకారం ఆన్లైన్ నందు పట్టాదారు పాస్ పుస్తకం చేర్పులు మార్పులు జరుగుతున్నాయి. వాస్తవంగా రీ సర్వే నిర్వహించిన తర్వాత గ్రామ లెక్కల నందు చేయు రాదు ఎలాంటి మార్పులు చేర్పులు చేయరాదు కానీ ఇక్కడ రెవెన్యూ అధికారులు ఇష్టానుసారంగా ఆన్లైన్లో మార్పులు చేర్పులు జరుపుతున్నారని ప్రజలు పేర్కొన్నారు. అసలు రీ సర్వే నిర్వహించిన తర్వాత ఎలాంటి మార్పులు చేర్పులు జరపరాదుకారుల సూచనలు ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు అనే విషయం బేకతారు చేసి రైతులను నానా ఇబ్బందులు చేస్తున్నారని ప్రజలు వాపోయారు.

## శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో ఆత్మకూరు మున్సిపాలిటీనీ అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం:- సింగల్ విండో చైర్మన్ ఎ.షహబుద్దీన్

**ఆత్మకూరు ఉదయం న్యూస్**



క ఆత్మకూరు :-ఈరోజు ఆత్మకూరు పట్టణంలోని, అర్బన్ కాలనీ నందు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి దాదాపు 15 లక్షల వ్యయంతో రహదారి నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సింగిల్ విండో చైర్మన్ ఏ. షహబుద్దీన్, మునిసిపల్ కో ఆప్షన్ నెంబర్ ఎం.ఏ.రషీద్, మున్సిపల్ కమిషనర్ ఓబులేష్ లతో కలిసి పట్టణ టిడిపి అధ్యక్షుడు వేణుగోపాల్ లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సింగిల్ విండో ప్రెసిడెంట్ ఏ.షహబుద్దీన్ మాట్లాడుతూ శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో ఆత్మకూరు పట్టణంలోని, అంతర్గత రహదారుల నిర్మాణాలు చేపట్టి, మున్సిపాలిటీనీ అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ నాగేశ్వరరావు నాయక్, కౌన్సిలర్ పార్వతమ్మ, మాజీ ఎంపిటిసి అలీ సాహెబ్, సీనియర్ టిడిపి నాయకులు రమేష్ గౌడు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఇస్మాయిల్, సలాం, పాల శివ, జావిద్, గోపి, కాంట్రాక్టర్ వెన్న శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ షాహిర్, సిబ్బంది రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లపై ఎటువంటి వేధింపులకు పాల్పడలేదు

కర్నూలు జిల్లా ఆస్పరి ప్రాజెక్ట్ పరిధిలోని పనిచేస్తున్న

**విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు షోకాజ్ నోటీసులు జారీ చేశాం**

**సిడిపిఓ మద్దమ్మ**



**స్పందన**

అంగన్ వాడి టీచర్లును వేధిస్తున్నట్లు తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఐ.సి.డి.యస్ సిడిపిఓ మద్దమ్మ పేర్కొన్నారు. ఇటీవల కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందిస్తూ సిడిపిఓ మ ద్దమ్మా ఇలా తెలిపారు. “అంగన్వాడి టీచర్లను వేధిస్తున్నట్లుగా అవాస్తమైన వార్తలు పాత్రికేయులు వ్రాయడం తగదని అటువైపే కాక అధికారులతో కూడా క్లారిటీ తీసుకోవాల్సిన అవసరం పాత్రికేయులకు ఉందన్నారు.ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని అంగన్ వాడి కేంద్రములు సక్రమంగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఇటీవల ఒక అంగన వాడి టీచర్ తీవ్ర మానసిక వేదనతో అనారోగ్యం పాలైందని వార్త గురించి ఆమె మాట్లాడుతూ దేవనకొండ మండలం కప్పట్రాల్ల 2 టీచర్ యం.లక్ష్మీదేవి కప్పట్రాళ్ళ గ్రామములో నివసించడం లేదని ఎమ్మిగనూరు మండలం నందు నివసిస్తూ రోజు ఎమ్మిగనూరు నుండి కప్పట్రాల్ల గ్రామమునకు తిరుగుతూ విధులను నిర్వహిస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. సంబంధిత అంగన్వాడి టీచర్ విధుల పట్ల నిర్లక్ష్య వైకరితొ ఉన్నారని, విధులు సరిగ్గా నిర్వహించడం లేదని అనేక మార్లు మెమోలు ఇవ్వడం జరిగిందన్నారు. అయిన ఆమెలో ఎటువంటి మార్పులు రాలేదని అందుకు గాను షోకాజ్ నోటీస్ జారి చేసామని ఆ తర్వతా ఈ

వార్తను ప్రచారం చెయ్యడం జరిగిందన్నారు. సంబంధిత టీచర్ ని తాను మానసికంగా వేధించలేదని కేవలం నిరాధార ఆరోపణలు చేశారని తెలిపారు.

## దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని మహాదేవపురం గ్రామంలోని ప్రధాన రహదారి

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ గారి కృషితో గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభంసంతోషం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు- సిరివెళ్ల మండలం లోని మహాదేవపురంలో ప్రధాన వీధి ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోకపోవడంతో ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ గారి కృషితో ఆమె ఆదేశాలతో గ్రామంలో సిసి రోడ్ల పనులను ప్రారంభించినట్లు మహాదేవపురం గ్రామం టిడిపి ఇన్చార్జ్ పి. ఎ. సి. యస్. డైరెక్టర్ వి. మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని మెయిన్ బజార్ వీధిలో సైడ్ కాలువలు లేక ఎండాకాలం లోకూడా వర్షాకాలాన్ని తలపించే విధంగా మురికి నీరు నిత్యం వీధిలో ప్రవహించేది ఈ విషయాన్ని శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ గారి దృష్టికి తీసుకవెళ్లిన వెంటనే గ్రామానికి సి,సి రోడ్లను సైడ్ కాలువలను మంజూరు చేసినట్లు ఆయన తెలుపుతూ, సైడ్ కాలువలను, సి, సి రోడ్లను పి, ఆర్, డి,ఈ,వెంకట రెడ్డి గారు అదేవిధంగా పి,ఆర్, ఏ, ఈ, రవికుమార్ గారు ఇంజనీరింగ్ అసిస్టెంట్ సువర్ణ గారి పర్యవేక్షణలో 15 లక్షల వ్యయంతో మహాదేవపురం గ్రామంలోని మెన్ బజార్ కాలనీ పనులను ప్రారంభించటం జరిగిందని ఆయన తెలిపారు.

## వనపర్తి జిల్లా నూతన అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు) కా కిమ్యా నాయక్ ఐఏఎస్( నేడే శుక్రవారం) పదవి బాధ్యతలు చేపట్టారు.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



ఈ సందర్భంగా జిల్లా అధికారులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్కా గుచ్ఛం అందజేసి వనపర్తి జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి భాను ప్రకాష్. శు భాకాంక్షలు తెలిపారు. వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్ ప్రసంగిస్తూ జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా స్థానిక సంస్థల పనితీరును బలోపతం చేస్తానని తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత సమన్వయం ఉండేలా కృషి చేస్తానని చెప్పారు. చిత్రంలో వనపర్తి జిల్లా అదునపు స్థానిక సంస్థల కలెక్టర్ కిమ్యా నాయక్. వనపర్తి జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి భాను ప్రకాష్. వనపర్తి జిల్లా జడ్పీ సీఈఓ యాదయ్య. సి సెక్షన్ అధికారి తదితరులుఉన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# జేఏసీ జిల్లా సెక్రటరీ జనరల్ గా పాలెం మహేష్ బాబు ఎన్నిక

**కడప జిల్లా జేఏసీ సెక్రటరీ జనరల్ గా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాలెం మహేష్ బాబు**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప నగరంలోని ఎన్జీవో భవన్లో జరిగిన జిల్లా జేఏసీ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా జేఏసీ చైర్మన్ గా ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, సెక్రటరీ జనరల్ గా పాలెం మహేష్ బాబు లను ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీలను అమలుపరచడంలో వైఫల్యం చెందిందని, హామీల అమలు సాధనకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి జేఏసీ కృషి చేస్తుందని తెలిపారు. ఐక్య పోరాటాల ద్వారానే ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు లబ్ధి చేకూరే విధంగా ముందుకు వెళ్తామని తెలిపారు. యుటిఎఫ్ గా సమస్యల సాధనకు నిరంతరం పోరాడుతున్నామని, ప్రస్తుతం 110 సంఘాలు కలిసిన జేఏసీతో కలవడం అందులో సెక్రటరీ జనరల్ గా కీలక బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సంఘాలను సమన్వయం చేసుకొని, సమస్యల సాధనకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# వైజ్ఞానిక ప్రాజెక్టుల విజ్ఞాన

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



రేపు దేశవ్యాప్తంగా జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని నేడు ఆళ్లగడ్డ టౌన్ లోని విశ్వశాంతి హై స్కూల్లో కరస్పాండెంట్ సి శ్రీనాథ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో విద్యార్థులు రూపొందించిన 107 వైజ్ఞానిక ప్రాజెక్టుల విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ప్రారంభించి విద్యార్థి బృందాన్ని ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తూ చంద్రయాన్ 3 ప్రాజెక్ట్ లాంచ్ చేసిన విధానము మరియు అంతరిక్ష రంగంలో ప్రవేశించిన భారతీయ మొదటి మహిళ కల్పనా చావ్లా విద్యార్థి విదేశాదరణ అభినందించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి అపుస్మ అధ్యక్షుడు టి అమీర్ భాష మాట్లాడుతూ సైన్స్ అంటే తెలుసుకోవడం నేర్చుకోవడం తెలుపుతూ మానవ జీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ శాస్త్రజ్ఞుల కృషిని కొనియాడుతూ ఈ వైజ్ఞానిక సదస్సుల ద్వారా విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత జ్ఞానాన్ని పెంపొందించి జ్ఞానవంతులై శాస్త్రవేత్తలై ఆళ్లగడ్డకు మంచి పేరు తీసుకొచ్చి గొప్పవారిగా విరాజిల్లుతూ మన దేశాన్ని అభ్యున్నత స్థానంలో నిలపాలని సందేశం ఇచ్చారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువులు క్రీడలే కాకుండా సైన్స్ రంగంలో కూడా విద్యార్థులను తీర్చిదిద్ది మా పాఠశాల నుండి శాస్త్రవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు నేడు మన దేశం సైన్స్ రంగంలో భారతీయ శాస్త్రవేత్తలు చేసిన కృషి ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి పొందారు ఈ కార్యక్రమంలో స్కూల్ కోఆర్డినేట్ మేడం వరలక్ష్మి గారు మరియు సైన్స్ టీచర్లు కె.వి సునీల్ కుమార్ సుభాషిని రమణ చంద్రావతి వెంకటలక్ష్మి పాల్గొన్నారు అదేవిధంగా ఈ యొక్క వైజ్ఞానిక సదస్సుకు ఆళ్లగడ్డలోని వివిధ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాల నుండి విద్యార్థులు ఉపాధ్యాయులు విచ్చేసి ప్రాజెక్టుల రూపకల్పనను తిలకించి విద్యార్థులను అభినందించడం జరిగింది

# జీఐ ఆన్ వీల్స్ బస్సులపై జీఐ వారసత్వ ప్రదర్శనకు టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం! గవర్నర్



**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులను జెండా ఊపి ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి పొన్నం ప్రభాకర్

దేశంలోనే తొలిసారిగా జీఐ ఆన్ వీల్స్, కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ ఎంజీబీఎస్, వద్ద తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీజీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ నాగి రెడ్డి , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ. జీఐ గుర్తింపు పొందిన కళారూపాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వాటిని ప్రాచుర్యంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. తెలంగాణ యువ రాష్ట్రంగా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేసుకోవడం అవసరమని తెలిపారు. సంస్కృతి సమాజానికి ఆత్మస్వరూపమని, సాంస్కృతిక అవగాహన లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు యువతలో సంప్రదాయ కళలపై ఆసక్తిని పెంచుతాయని, కళాకారులకు గౌరవాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు.

రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. ఈ కార్యక్రమం గవర్నర్ దూరదృష్టి ఫలితమని తెలిపారు. జీఐ ఉత్పత్తుల ప్రాచుర్యం, మార్కెటింగ్ మరియు విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థిక స్థితి మెరుగు పడుతుందని చెప్పారు. టీజీఎస్ ఆర్టీసీ ద్వారా ఈ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో అమలు చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

అదేవిధంగా పోచంపల్లి ఇక్కత్ వరంగల్, వరంగల్ తివాచీలు కార్పెట్లు, కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ, నారాయణపేట్ చీరలు, చెరియల్ స్క్రోల్ పెయింటింగ్స్, నిర్మల్ పెయింటింగ్స్ వంటి తెలంగాణకు చెందిన ఆరు ప్రముఖ జీఐ హస్తకళలను బస్సులపై ప్రత్యేకంగా ప్రతిష్టించారు. ఈ కళారూపాలు తెలంగాణ కళాకారుల నైపుణ్యానికి ప్రతీకలుగా నిలుస్తూ, ప్రజా రవాణా ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం పొందనున్నాయి. ప్రజా రవాణా వ్యవస్థను సృజనాత్మక వేదికగా మలచి, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలకు చేరవేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా చేపట్టటం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. టీజీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ నాగి రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే ఈ కార్యక్రమం గవర్నర్ ఆలోచనల ఫలితమని తెలిపారు. బస్సులపై జీఐ కళారూపాలను ప్రదర్శించడం ద్వారా సంస్కృతిని ప్రజలకు చేరువ చేయడంతో పాటు కళాకారులకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యమని చెప్పారు.

ఈ బస్సులపై ప్రదర్శించిన డిజైన్లను జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ జేఎన్ఏఎఫ్ఏయూ, విద్యార్థులు రూపొందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నగదు బహుమతులు మెమొంటోలు అందజేశారు. జీఐ గుర్తింపుల సాధనలో సేవలందించిన సుభజిత్ సహా ప్రత్యేకంగా సన్మానించారు. ఆరు జీఐ కళారూపాలకు చెందిన కళాకారులను కూడా ఘనంగా సత్కరించారు.

తదనంతరం గవర్నర్, మంత్రి, జిల్లా కలెక్టర్ టీజీఎస్ ఆర్టీసీ అధికారులు కలిసి జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.

భౌగోళిక సూచిక జీఐ,అనేది ఒక ప్రాంతానికి ప్రత్యేకమైన ఉత్పత్తి లక్షణాలు, నైపుణ్యం, సంప్రదాయాన్ని ప్రతిబింబించే సమిష్టి మేధో సంపత్తి హక్కు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి 18 జీఐ గుర్తింపు పొందిన ఉత్పత్తులు ఉన్నాయి. జీఐ గుర్తింపు ద్వారా సంప్రదాయ కళలు, వారసత్వాన్ని సంరక్షించడం, నకిలీలను నివారించడం, కళాకారులకు గుర్తింపు కల్పించడం, వారి జీవనోపాధిని స్థిరంగా నిలుపుటకు దోహదపడుతుంది. ఈ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రాజశేఖర్, ఖుస్రో షా ఖాన్, రీజినల్ మేనేజర్లు శ్రీలత, సుధ పరిమళ,

# రోడ్ సేఫ్టీ అవగాహనలో భాగంగా ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహణ

**ట్రాఫిక్ ఏసిపి యం. సుమన్ కుమార్**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ యస్. సాధన రష్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు, విపంచి ఆడిటోరియంలో ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని ట్రాఫిక్ ఏసిపి యం.సుమన్ కుమార్, ఆధ్వర్యంలో ట్రైనీ ఐ.పి.ఎస్ అయేషా ప్రారంభించారు.

ట్రాఫిక్ పోలీసు విభాగము ప్రత్యేక చొరవతో పోలీసు శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించ బడింది. ముఖ్యంగా హెవీ వెహికిల్స్ అయిన బస్సు, లారీ, ఆటో మరియు ఇతర గూడ్స్ వాహన డ్రైవర్ల కోసం ఏర్పాటు చేయబడింది.

సిద్దిపేట జిల్లాలో నేషనల్ మరియు స్టేట్ హైవేలు ఉండటంతో రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు తెలిపారు. శిబిరంలో పాల్గొన్న డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేశారు. అలాగే కంటి ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ట్రైనీ ఐ.పి.ఎస్ అయేషా మాట్లాడుతూ. రోడ్డు భద్రతలో కంటి చూపు అత్యంత కీలకమని, ముఖ్యంగా హెవీ వాహన డ్రైవర్లు తమ కంటి ఆరోగ్యాన్ని నిరంతరం





పరీక్షించుకోవాలని సూచించారు. డ్రైవర్లు ఆరోగ్యంగా ఉంటేనే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఇటువంటి శిబిరాలు

భవిష్యత్తులో కూడా నిర్వహించేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

అలాగే యం.సుమన్ కుమార్ ఎ.సి.పి ట్రాఫిక్ మాట్లాడుతూ. డ్రైవర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో పాటించాల్సిన రోడ్డు భద్రతా నియమాలు, జాగ్రత్తలు గురించి వివరించారు. రోడ్డుపై ప్రయాణించే ప్రజల ప్రాణాలు డ్రైవర్ల బాధ్యతలో ఉంటాయని, కాబట్టి ఏమరపాటు లేకుండా బాధ్యతాయుతంగా వాహనం నడపాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట, దుబ్బాక మరియు గజ్వేల్ ప్రాంతాలకు చెందిన ఆర్టీసీ డ్రైవర్లు సహా దాదాపు 300 మంది డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ట్రాఫిక్ విభాగ సిబ్బంది, హాస్పిటల్ వైద్యులు మరియు పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఎసిపి రవీందర్ రెడ్డి సిద్దిపేట వన్ టౌన్ సిఐ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ రాజు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా మెడికల్ కాలేజీని సందర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

మెడికల్ కళాశాలను సందర్శించివిద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న నిరంజన్ రెడ్డి విద్యా సంస్థలను నిర్వీర్యం చేయడమే ప్రభుత్వ లక్ష్యమా....మెడికల్ కళాశాల ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మించడం అవివేకం.విద్యా ఆరోగ్య శాఖ మంత్రికి లేఖతో పాటు సమస్యను ఫోన్ ద్వారా వివరించిన మాజీ మంత్రి సానుకూలంగా స్పందించిన దామోదర రాజనర్సింహ . మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్థానిక మెడికల్ కళాశాలను సందర్శించి విద్యార్థుల ను కలసి కళాశాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని మెడికల్ కళాశాల ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ కోసం 8ఎకరాల స్థలం కేటాయించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రములో అత్యంత ఉన్నత ప్రమాణాలతో మెడికల్ కళాశాల ఉండాలని భావి విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఉండాలని మెడికల్,ప్యారా మెడికల్,హాస్టల్,రీసర్చ్ సెంటర్,వసతిని దృష్టిలో ఉంచుకొని 50ఎకరాలతో సువిశాలమైన మెడికల్ కళాశాల ఆవరణ ఏర్పాటు చేయడం జరిగిందని

ఇందులో నర్సింగ్ కాలేజ్ పూర్తి అయి అందులో ప్రస్తుతం మెడికల్ కళాశాల కొనసాగిస్తున్నారని అదేవిధంగా మెడికల్ కళాశాల అన్ని హంగులతో రూపుదిద్దుకుంటుంది అని అన్నారు.

ప్రభుత్వం అనాలోచిత చర్యలతో మెడికల్ కళాశాల ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ కోసం 8ఎకరాలు కేటాయించడం అనైతిక చర్య అని



దుయ్యబట్టారు.

రాబోవు రోజుల్లో మెడికల్ కళాశాలకు అనేక మౌలిక వసతుల కోసం స్థలం అవసరమని ప్రభుత్వం పునః పరిశీలించి యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలమును ఉపసంహరించుకోవాలని అన్నారు.

ప్రభుత్వ స్థలాలు అనేకం ఉన్నాయని వాటిలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మించాలని మాకు ఎటువంటి అభ్యంతరం లేదని అన్నారు.సంప్రదింపులు,చర్చలు లేకుండా ఏకపక్షంగా కేటాయించడం పద్ధతి కాదని అన్నారు.

మెడికల్ కాలేజీలు వెలువడే వ్యర్థాలు డిస్పోజల్ మేనేజ్మెంట్ ద్వారా దూరం చేయడం జరుగుతుందని అటువంటి ఆవరణలో స్కూల్ ఏర్పాటు చేయడం విద్యార్థుల ఆరోగ్యాలతో చెలగాటం అడట మేననని అన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కి నిరంజన్ రెడ్డి లేఖ.

దామోదర రాజనర్సింహ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కి మెడికల్ కళాశాల ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మించడాన్ని వ్యతిరేకిస్తూ ఇక్కడి పరిస్థితులను వివరిస్తూ లేఖా వ్రాసి స్వయంగా ఫోన్ చేసి పునఃపరిశీలన చేయాలని విజ్ఞప్తి చేశారు.

సానుకూలంగా స్పందించిన మంత్రిగారు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

ప్రభుత్వ స్థలాలు అందుబాటులో లేకుంటే నా సొంత స్థలం ఇవ్వడానికి సిద్ధమని,మెడికల్ కళాశాల ఆవరణలో ఎటువంటి ఇతర నిర్మాణాలకు పూనుకోవద్దని ఇది భవిష్యత్ తరాలకు,ప్రజాహితానికి ముప్పు వాటిల్లుతుందని గౌరవ నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,గంధం.బాలపీర్,గంధం.పరంజ్యోతి, ధర్మా నాయక్,కౌన్సిలర్స్ మురళీ సాగర్, శ్రీకర్ గౌడ్,ప్రేమ్ నాథ్ రెడ్డి,హరిబాబు,బండారు.కృష్ణ,దేవర్ల.నరసింహ,రవి ప్రకాష్ రెడ్డి,బాబు నాయక్, డాక్టర్.డ్యానియల్,హేమంత్ ముదిరాజ్, వెంకట్ సాగర్,జోహెబ్ హుస్సేన్,చిట్యాల.రాము,మంద.రాము,బొబ్బిలి.ప్రేమ్ కుమార్,పెద్ద ముక్కల.రవి,ముద్దు సార్,తేజా రెడ్డి,మద్రికుంట.శ్రీను,కురుమూర్తి,తదితరులు ఉన్నారు.



# ప్రారంభమైన హోలీ సంబరాలు.

**మండల కేంద్రంలో నేటికి కొనసాగుతున్న కర్ణాటక జానపద కార్యక్రమం.ఐదు రోజుల పాటు హాస్య సన్నివేశాలతో అలరించనున్న చిన్నారులు,యువకులు.**

**హోళగుంద,ఉదయం న్యూస్:**

రాష్ట్ర సరిహద్దు మండలంలో కర్ణాటక జానపద సాంస్కృతిక కార్యక్రమాలు నేటికి కొనసాగుతున్నాయి.శుక్రవారం మండల కేంద్రంలో హెలీ సంబరాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.ఉదయం ఈ రమణీయమైన కార్యక్రమం శ్రీ ఉరవకొండ మహస్వాముల మఠం నుంచి మేళతళాలతో,బిరప్ప డోళ్ళు,తప్పేట,సకల వాయిద్యాలతో పురవిధుల గుండా యువకులు మహిళల వేషధారణలో కుంభోత్సవాని మోసుకొని ఊరేగింపుగా వేళ్ళారు.అనంతరం మఠం వద్ద చేరుకొని అక్కడ కమన్నకు బలిదానం,కామనకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముఖ్యంగా ఇక్కడి రైతన్నలు తమ పంటలు చేతికందిన తర్వాత ఇక్కడి ప్రజలు,యువకులు కలిసి కట్టుగా ఉత్సహంగా పాల్గొని ఆందోత్సవంతో ఈ పండుగ జరుపుకోవడం ఆనవాయితీ.ప్రతి రోజు ఒక్కొక్క రకమైన హాస్య సన్నివేశాలను వేసి ఐదు రోజుల పాటు ప్రదర్శించి ప్రజలను సంతోషింప చేస్తారు.అలాగే సాయంత్రం కుటిద్దరే కుటమ్మ అనే వేషాన్ని వేసి అందరిని అలరించారు.ఆఖరి రోజు కామన దహనం ఇతర నాటక సన్నివేశాలతో ఏనుగు మీద కమన్నను ఉరేగించి,అర్ధరాత్రి కామ దహన కార్యక్రమం నిర్వహిస్తారు.చివరి రోజున మృత దేహం ఊరేగింపు, వివాహ వేడుకల ఊరేగింపు,రంగుచెల్లుట(వసంతోత్సవంతో)కార్యక్రమం ముగుస్తుందని భక్తులు తెలిపారు.



# రీ సర్వే పూర్తయిన ఎన్నాళ్ళు వేచి చూడాలి?

గత ప్రభుత్వ హాయంలో 2023 సంవత్సరంలో హోలాగుంద ఉదయం న్యూస్ మండలం పరిధిలో గజ్జహల్లి గ్రామం లో ప్రభుత్వం వారు భూములు రీ సర్వే చేసి ఉన్నారు. అయితే రీ సర్వే చేసిన రెవెన్యూ అధికారులు పూర్తిగా రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విచ్చలవిడిగా సర్వే కొలతలు చేసి సర్వే కొలతలు వేసి అనేక అవకతవకలకు పాల్పడినారని గజ్జహల్లి గ్రామ ప్రజలు శుక్రవారం ఆరోపించారు. రైతులు ప్రస్తుతం రైతులు రీ సర్వే నిర్వహించిన తర్వాత పూర్తికాకుండానే కొంతమంది సర్వే అధికారులు గ్రామం నందు మధ్య దళారులతో చేతులు కలిపి ఇష్టానుసారంగా రైతులను నట్టేట ముంచారు. ప్రస్తుతం రైతులు బ్యాంకు లోన్లు ఇతర ఆర్థిక సమస్యల కోసం, భూ కొనుగోలు, అమ్మకాలకు చేయాలనుకున్న ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రస్తుతం వెళ్లి ఇంకా ఎంత ఇంకా రెవెన్యూ రికార్డుల ప్రకారం ఆన్లైన్ నందు పట్టాదారు పాస్ పుస్తకం చేర్పులు మార్పులు జరుగుతున్నాయి. వాస్తవంగా రీ సర్వే నిర్వహించిన తర్వాత గ్రామ లెక్కల నందు చేయు రాదు ఎలాంటి మార్పులు చేర్పులు చేయరాదు కానీ ఇక్కడ రెవెన్యూ అధికారులు ఇష్టానుసారంగా ఆన్లైన్లో మార్పులు చేర్పులు జరుపుతున్నారని ప్రజలు పేర్కొన్నారు. అసలు రీ సర్వే నిర్వహించిన తర్వాత ఎలాంటి మార్పులు చేర్పులు జరపరాదుకారుల సూచనలు ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు అనే విషయం బేకతారు చేసి రైతులను నానా ఇబ్బందులు చేస్తున్నారని ప్రజలు వాపోయారు. అసలు గజ్జహల్లిలో రీసర్వే పూర్తయిందా లేదా అని అనుమానం ప్రశ్నార్థకంగా ఉందని ప్రజలు రెవెన్యూ అధికారులను నిరదీశారు. ఆంధ్ర రాష్ట్రంలో ఏ రాష్ట్రంలో జరగని అవినీతి ఇక్కడ మాత్రం కొంతమంది రీసర్వే కొరకు మండలాల నుండి వచ్చిన గ్రామ సర్వేయర్లు ఇష్టానుసారంగా అవినీతికి పాల్పడుతున్నారని ప్రజలు విమర్శించారు. లక్షలాది రూపాయలు అవినీతికి పాల్పడుతున్నారే అనుమానం కలుగుతుందని ప్రజలు ఆందోళన చెందారు. కావున జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, ఆదోని సబ్ కలెక్టర్, హోళగుంద తాసిల్దార్ చర్యలు తీసుకుని రీ సర్వే చేసిన రైతులకు న్యాయం చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# బడ్జెట్ సమావేశాలలో బద్వేల్ నియోజకవర్గానికి నిధులు కేటాయించకపోవడం దుర్మార్గం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




మొన్న జరిగిన శాసనసభ బడ్జెట్ తో కూడిన సమావేశాలలో బద్వేల్ నియోజకవర్గానికి ఒక రూపాయి కూడా నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమని సిపిఐ యమ్ యల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ అన్నారు

శుక్రవారం స్థానిక భగవత్ సింగ్ నగర్ ఆ పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ మెంబర్ కే జకరయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014-19 సంవత్సరంలో సోమశిల వెనుక జలాలను ఒక టీఎంసీని బద్వేల్ ప్రాంతానికి ఆనాడు ఎన్నికల ముందు ఆర్భాటంగా జీవో ఇచ్చి గత వైసిపి ప్రభుత్వం లో నిధులు విడుదల చేయలేదని గగ్గోలు పెట్టిన టిడిపి నేతలు నేడు వారి ప్రభుత్వమే అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఇప్పటికే నాలుగు ఐదు క్యాబినెట్ సమావేశాలు జరిగినప్పటికీ ఒక రూపాయి నిధులు కేటాయించకపోవడం బాధాకరమని అన్నారు సోమశిల వెనుక జలాల జీవో కొరకు 100 కోట్ల నిధులు కేటాయిస్తే గోపవరము అట్లూరు బద్వేలు సస్యశ్యామలం అవుతుందని నీటి కొరత ఉండదని వారన్నారు సోమశిల వెనుక జలాలను బద్వేలు పెద్ద చెరువుకు రప్పించి మినీ రిజర్వాయర్ గా ఏర్పాటు చేయాలని అదేవిధంగా వెలుగొండ నుండి కలసపాడు రాచెరువుకు ఒక టీఎంసీ నీరును ఏర్పాటు చేసి మినీ రిజర్వాయర్గా ప్రకటించాలని డిమాండ్ చేశారు బద్వేలు పెద్ద చెరువు కలసపాడు రాచెరువు మినీ రిజర్వాయర్గా తయారు చేయడం వలన బద్వేలు నియోజకవర్గం సస్యశ్యామలమవుతుందని కరువు వలసలు ఆగిపోతాయని వారన్నారు తక్షణమే కూటమి ప్రభుత్వానికి బద్వేలు నియోజకవర్గ రైతాంగం పట్ల ఏమాత్రం ప్రేమాభిమానాలు ఉన్న బద్వేలు పెద్ద చెరువు రాచెరువులకు టీఎంసీ నీళ్ళు కేటాయించి మినీ రిజర్వాయర్ గా తయారు చేయాలని ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ ప్రాంతంలో దొరుకుతున్న ఎదురు బంకమట్టి లతో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఎన్నో ఏళ్లుగా ఈ నియోజకవర్గ ప్రజలు కలలుగంటున్న భాకరాపేట గిద్దలూరు బద్వేల్ మీదుగా రైలు మార్గం ఏర్పాటుకు ప్రభుత్వం ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఎంపీలు కృషి చేయాలని కోరారు అదేవిధంగా బద్వేల్ పట్టణానికి చుట్టూ నాలుగు మండలాలు ఉన్నాయని కనీసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక ఎయిడెడ్ కళాశాలకే పరిమితమవుతున్నారని తక్షణమే ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఐ యమ్ యల్ జిల్లా కమిటీ సభ్యులు కే జగయ్య జిల్లా కన్వీనర్ బి అనిల్ కుమార్ సిపిఐ ఎంఎల్ బద్వేలు ఏరియా కమిటీ సభ్యులు కే బాబు, జయరామరాజు, గంటా మహబూబ్ బాషా, చంద్రపాల్, నారాయణ, రవికుమార్, గుర్రప్ప, తదితరులు పాల్గొన్నారు

# శిథిలావస్థకు చేరిన హెల్త్ ఆరోగ్య ఉపకేంద్రం పడగొట్టి, కొత్త ఆరోగ్య కేంద్రాన్ని, పైన 108 అంబులెన్స్ కార్యాలయాన్ని కట్టాలి:-మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, సోషల్ వర్కర్ కలపండి.నాగరాజు

**ఆత్మకూరు ఉదయం న్యూస్**

అద్దె భవనాలలో కొనసాగుతున్న ఆరోగ్య ఉప కేంద్రం: సోషల్ వర్కర్ కలబండి.నాగరాజు

పాములపాడు :-పాములపాడులోని, కే.జీ.రోడ్డు పక్కన ఉన్న పురాతనమైన ఆరోగ్య ఉప కేంద్రం శిధిలావస్థకు చేరి ఉన్నదని, దాన్ని పడగొట్టి, క్రింద హెల్త్ సబ్ సెంటర్ ను, పైన 108 అంబులెన్స్ కార్యాలయాన్ని ప్రభుత్వం వెంటనే కట్టాలని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న కోరారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే.అంకన్న మాట్లాడుతూ పాములపాడు మండలం లో అన్ని గ్రామాలలో అన్ని హెల్త్ సెంటర్లు కొత్త గా, చాలా చక్కగా, నిర్మించారు. కానీ పాములపాడు హెడ్ క్వాటర్ లో శిదిలావస్థకు చేరింది. దీనిని గత ప్రభుత్వంలో పాములపాడులో పడిపోవడానికి రెడీగా ఉన్న ఈ హెల్త్ సబ్ సెంటర్ ను కూలగొట్టి, క్రింద ఆరోగ్య ఉప కేంద్రాన్ని, పైన 108 అంబులెన్స్ కార్యాలయాన్ని నిర్మించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన కూడా, ఇంతవరకు దీనికి మోక్షం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం పడిందంటే ఈ సబ్ సెంటర్లో మోకాళ్లలోతు నీళ్లు నిలబడతాయని, పాములు, తేళ్ళు, పలు రకాల విష సర్పాలు లోపలికి వచ్చి ప్రమాదకరంగా మారిందన్నారు. దీనిని ఏ నాయకుడు, ఏ అధికారి పట్టించుకోకపోవడంతో, చిన్న ఇరుకైన అద్దె భవనంలో హెల్త్ సబ్ సెంటర్ ను వైద్య సిబ్బంది నిర్వహిస్తున్నారని అన్నారు.అద్దె భవనంలో చాలా ఇబ్బంది పడుతున్నారు అని, హెల్త్ సూపర్వైజర్ మద్దయ్య, విజిట్ కి



వెళ్ళినప్పుడు అక్కడి పరిస్థితి చాలా దారుణంగా ఉన్నాయని, అద్దె భవనంలో ఉంటున్నారు,చెప్పారు.మరియు ఏఎన్ఎమ్,లు మాధవి, అనురాధ వాళ్ళు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుంన్నామని, అంతే కాకుండా పాములపాడు ఆశా కార్యకర్తలు దేవమణి, వెంగమ్మ, మొగిలీశ్వరమ్మా, విజయ కుమారి లు వీళ్ళు కూడా ప్రతి రోజు చాలా సబ్ సెంటర్ లేక అద్దె భవనంలో చాలా ఇబ్బందికరంగా ఉన్నదని మాల మహా నాడు రాయలసీమ అధ్యక్షుడు కలవండి.అంకన్న కి, సమాజసేవకుడు కలబండి నాగరాజు లకు తమ గోడు వినిపించారు.

సోషల్ వర్కర్ కలబండి నాగరాజు మాట్లాడుతూ పాములపాడు ఆరోగ్య ఉపకేంద్రం దగ్గరకు వచ్చే గర్భవతులకు, బాలింతలకు, చిన్నపిల్లలకు వ్యాక్సిన్లు, ఇంజక్షన్లు, టీకాలు వేయించుకోవడానికి వచ్చే వారు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. 108 సిబ్బందికి కూడా రెస్ట్ రూమ్ లేక, ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో టేబుల్ల, కుర్చీల, మెటీరియల్ల సందులలో దోమల మధ్య నిద్ర పోవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే గిత్త.జయ సూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర. శివానందరెడ్డి, జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పాములపాడులో ఆరోగ్య ఉప కేంద్రాన్ని, దానిపైన 108 అంబులెన్స్ కార్యాలయాన్ని వెంటనే నిర్మించాలని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, సమాజసేవకుడు కలబండి. నాగరాజు, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లికార్జున, ఏఎన్ఎంలు, మాధవి, అనురాధ లు కోరారు.

పాములపాడు మండల వైద్య అధికారిణి కి వివరణ కోరగా డాక్టర్ ఇ.వి.నాగలక్ష్మిదేవి మాట్లాడుతూ ఆరోగ్య ఉపకేంద్రం శిథిలావస్థలో ఉన్నదని, పడిపోవడానికి సిద్ధంగా ఉన్నదని, దీని కారణంగా మా హెల్త్ సిబ్బంది చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము అన్నారు. అనే విషయం గత ప్రభుత్వం నుండి కూడా మా పై ఉన్నతాధికారులకు మరియు ప్రజా ప్రతినిధులకు కూడా ఈ సమస్య గురించి తెలపడం జరిగిందన్నారు. ఇప్పుడు ఈ కూటమి ప్రభుత్వం అయిన చొరవ తీసుకొని ఆ బిల్డింగ్ లో పడగొట్టి, కొత్త ఆరోగ్య ఉపకేంద్రాన్ని, దానిపైన 108 అంబులెన్స్ ఆఫీస్ కట్టించాలని మనవి చేస్తున్నామని అన్నారు.

# రేవంత్ రెడ్డి మైసం పల్లి గ్రామం కి వచ్చి చూడు: కాళేశ్వరం నీళ్లు వస్తున్నాయ రావా తెలుస్తుంది!

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**
**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

హరీష్ రావు మాట్లాడుతూ కరువు ప్రాంతం గా ఉన్న ఈ నేలలో కాళేశ్వరం నీళ్లు తెచ్చిన ఘనత కెసిఆర్ ది.

పారె కాలువలు పచ్చని పంట పొలాలే కాళేశ్వరం నీళ్లకు సజీవ సాక్ష్యాలు.మైసం పల్లి గ్రామాన్ని గ్రామపంచాయతీ చేసుకొని మంచి అభివృద్ధి చేసుకున్నాం

రూ. 10లక్షలతో పెద్దమ్మ గుడికి అభివృద్ధి చేసుకున్నాము.రూ. 50 లక్షలతో లక్ష్మి నృసింహ స్వామి గుడి కట్టుకున్నాం.నంగునూర్ మండలం మైసం పల్లి గ్రామ పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.

నంగునూర్ మండలం మైసం పల్లి గ్రామం లో జరుగుతున్న శ్రీ పెద్దమ్మ దేవాలయ ఉత్సవాలకు హాజరైన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని నిర్మించుకోవాలన్న ఎన్నో ఏళ్ల కోరిక నెరవేరిందన్నారు. ఒకప్పుడు ఊర్లోకి వస్తే నర్మెట్ట నుండి మాది మాకు గ్రామ పంచాయతీ కావాలని అడిగేవారు. అప్పుడు రోడ్లు కూడా మంచిగ ఉండేవి కాదని ఇప్పుడు మైసంపల్లి గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసుకొని గల్లి గల్లికి సీసీ రోడ్లు, అభివృద్ధి పనులు చేసుకున్నామని చెప్పారు. ఈ పెద్దమ్మ గుడి కట్టుకుంటాం అని గ్రామ పెద్దలు వస్తే 10 లక్షలు నా వంతుగా ఆనాడు ప్రభుత్వం



నుండి మంజూరు చేపించిన,అదే విధంగా గ్రామంలో లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం కోసం రూ.50 లక్షలు అందజేయడం జరిగిందన్నారు. ఒకప్పుడు మనది కరువు ప్రాంతం నీళ్లు అసలు ఉండకపోవు.కానీ కాళేశ్వరం వల్ల మన ప్రాంతం కి ఒక కల వచ్చింది ఇవాళ రెండు పంటలకు నీళ్లు అందుతున్నాయి అంటే కెసిఆర్ కట్టిన కాళేశ్వరం తోనే సాధ్యం అవుతుంది..కెసిఆర్ ఆశీస్సులతో నర్మెట్టలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కూడా ప్రారంభమైంది నిజంగా నా జన్మ ధన్యమైంది అనిపించింది. మైసంపల్లికి ఎప్పుడూ వచ్చినా బిందెలు అడ్డుపెడుతుండే..ఇప్పుడు ఎండాకాలంలో కూడా కాలువల్లో నీళ్ళు చూస్తున్నాం. కాళేశ్వరంతో ఒక్క ఎకరాకు నీళ్ళైనా అందుతున్నాయా అని రేవంత్ అంటుండు ఆయనను ఏమనాలి? మన మైసంపల్లి లో ఉన్న నీళ్ళని ఏమనాలి. దా మైసం పల్లి కి వచ్చి చూడు రేవంత్ రెడ్డి. కాళేశ్వరం నీళ్లు పారుతున్నాయ లేద తెలుస్తుంది. కాళేశ్వరం ప్రాజెక్టును కట్టుకున్నాం కనకనే 80 వేల ఎకరాల్లో సిద్దిపేటలో పంట పండుతున్నది. ఆనాడు కరోనా వచ్చినా కెసిఆర్ రైతుబంధు ఆపలేదు ఇప్పుడు మార్చి వచ్చింది అయినా రైతుబంధు పడ్త లేదు, మొత్తం ఐదు పంటల్లో మూడు పంటలకు రైతుబంధు ఎగ్గొట్టిండు.సగం రుణమాఫీ అయింది.

కేసీఆర్ ఉన్నప్పుడు యూరియా మన ఇంటి దగ్గరికి వచ్చేది. ఇప్పుడు యూరియా కావాలంటే లెక్కలేనన్ని తిప్పలు ఉన్నాయి. కెసిఆర్ స్వయంగా రైతు కాబట్టి ఒక్కొక్కటిగా రైతులను ఆదుకున్నడు రెండేళ్లలో సీన్ రివర్స్ అయిపోయింది.

కాంగ్రెస్ వచ్చినాక చేప పిల్లలు వేసుడే బంద్ అయిపోయిందన్నారు.

ఏది సక్కగా లేదు

బతుకమ్మ చీరలు బంద్ అయినయ్, కేసీఆర్ కిట్ బంద్ అయిపోయింది. కల్యాణలక్ష్మి బంద్ అయిపోయింది.కేసీఆర్ ఉన్నప్పుడు ఎంత మంచిగా ఉండే. ప్రజలకు అన్ని విషయాలు అర్థమవుతున్నాయని చెప్పారు. అబద్దాలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు హరీష్ రావు సత్కరించారు.

# పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం విజయవంతం:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కరీంనగర్ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా డ్రైవర్ల కోసం నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరం అత్యంత విజయవంతమైంది. పోలీస్ శాఖ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ బాలాజీనగర్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ మెగా శిబిరంలో 448 మంది డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకున్నారు.సమగ్ర కంటి పరీక్షలు పాల్గొన్న ఆసుపత్రులు:నగరంలోని ప్రముఖ కంటి ఆసుపత్రులు ఈ శిబిరంలో పాల్గొని డ్రైవర్లకు అత్యాధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించాయి.డాక్టర్. అగర్వాల్స్ ఐ హాస్పిటల్, 85 మందికి పరీక్షలు.వాసన్ ఐ కేర్, 96 మందికి పరీక్షలు.లయన్స్ డాక్టర్ మాడేకర్ ఐ హాస్పిటల్,85 మందికి పరీక్షలు.శరత్ మ్యాక్సివిజన్ ఐ హాస్పిటల్,95 మందికి పరీక్షలు.డాక్టర్ రాకేష్ ఐ హాస్పిటల్,87 మందికి పరీక్షలు.ఉచిత మందులు మరియు కళ్లద్దాల పంపిణీ.పరీక్షల అనంతరం అవసరమైన డ్రైవర్లకు లయన్స్ క్లబ్ ఆఫ్ బాలాజీనగర్ తరపున 200 కళ్లద్దాలు, 200 కంటి చుక్కల మందులను ఉచితంగా అందజేశారు. అలాగే, రేకుర్తి హాస్పిటల్ వారు సుమారు 50 మందికి ఉచిత సర్జరీ కార్డులను పంపిణీ చేశారు.ప్రముఖుల సందేశం:ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ.సురక్షిత చూపు సురక్షిత డ్రైవింగ్-సురక్షిత గమ్యం,అనే నినాదంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. డ్రైవర్లకు కంటి చూపు సరిగ్గాఉండటం వల్ల రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, అడిషనల్ డీసీపీ భీం రావు, ఏసీపీ లు వెంకటస్వామి, విజయకుమార్ ఇన్స్పెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బాలాజీనగర్ తరపున ప్రెసిడెంట్ లయన్ ఏ. రవీందర్ రెడ్డి, వి.రాధాకృష్ణ రెడ్డి, వెంకట రమణ రెడ్డి,గౌతమ్ మరియు హెచ్. రాజిరెడ్డి పాల్గొన్నారు.

# కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన: చిత్రా మిశ్రా

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కరీంనగర్ జిల్లా నూతన కలెక్టర్ గా చిత్రా మిశ్రా శుక్రవారం కలెక్టరేట్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రాను కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్ , పలువురు జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ టీచర్ల జీతాలు ఎక్కువ ఉన్నాయ్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




ప్రైవేట్ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా తీసేయాలిరేవంత్ రెడ్డికి విద్యా కమిషన్ నివేదిక. ప్రభుత్వ టీచర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది జీతాలుమార్కెట్ ప్రమాణాల కంటే ఎక్కువగా ఉన్నాయని, వాటిని సమీక్షించి క్రమబద్ధీకరించాలని రేవంత్ రెడ్డికి నివేదిక అందజేసిన విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

వారికి పెరుగుతున్న జీతాలు, అలవెన్సులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు భారంగా మారాయని, దీంతో విద్యారంగం బలోపేతం చేయడం కష్టంగా మారుతుందని నివేదిక.

టీచర్ల జీతాలు తగ్గించడం ద్వారా మిగిలిన నిధులతో స్కూళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించవచ్చని నివేదికలో పేర్కొన్న విద్యా కమిషన్.

ప్రైవేట్ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా తీయాలని రేవంత్ రెడ్డికి విద్యా కమిషన్ సిఫార్సు.

# చేనేత కుటుంబం పై ఎస్సై గూండా గిరీ...

**చేనేత కుటుంబం పై పోలీసుల వేధింపులు**

**వృద్ధులపై ఎస్సై దాడి, దూషణ, బెదిరింపులు**

**సోషల్ మీడియాలో వీడియో వైరల్**

**రెండు వారాలుగా అజ్ఞాతంలోఉన్న బాధితులు**

**జాతీయ మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు**



చీరాల: రెండు కుటుంబాల మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించాల్సిన పోలీసు అధికారి ఓ వృద్ధుడిపై చేయి చేసుకోవడం, అసభ్యకరంగా దూషించటం, అధికార దుర్వినియోగానికి పాల్పడడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఒక చేనేత కార్మికుడిపై ఒక పోలీస్ అధికారి గూండా గిరి చేసిన సీసీటీవీ ఫుటేజీ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన ఈనెల 11వ తేదీన బాపట్ల జిల్లా వేటపాలెం మండలం రామన్నపేట పంచాయితీ పరిధిలోని బాపయ్యనగర్ లో చోటు చేసుకున్నట్లు తెలిసింది.ఈ ఘటనలో సీసీ ఫుటేజ్ నందు నమోదైన దృశ్యాలు పోలీసు వ్యవస్థ తలదించుకునేలా ఉన్నాయి. బెదిరింపులకు భయపడి అజ్ఞాతంలోకి వెళ్లిన ఆ దంపతులు బంధువుల సహకారంతో గురువారం జాతీయ మానవ హక్కుల కమీషన్కు ఫిర్యాదు చేశారు.

వివరాల్లోకి వెళితే రెండు కుటుంబాల మధ్య కసువు చిన్ని పోసే విషయమై గత నాలుగు నెలల క్రితం ఏర్పడిన చిన్న వివాదం విషయంలో స్థానిక అధికార పార్టీ నేతలు జోరబడి, తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించడంతో సమస్య జటిలంగా మారింది. కుటుంబాల సమస్యను పంచాయతీ గల్లి సమస్యగా మార్చిన స్థానిక నాయకులు వేటపాలెం ఎస్సై పి.జనార్ధన్ తన సిబ్బందితో ఆ ప్రాంతానికి వెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే అక్కడ జరిగిన వాగ్వాదం మధ్యలో ఎస్సై జనార్ధన్ ను ప్రోత్సహించడంతో, ఫిబ్రవరి 11వ తేదీ రాత్రి పింజల వీర నాగేశ్వరరావు ఇంటికి తన సిబ్బందితో వెళ్లిన ఎస్సై వృద్ధుడుపై చేయి చేసుకోవడంతో పాటు తీవ్ర పరుష పదజాలంతో దుర్భాషలాడటం సీసీ పుటేజిలో నమోదైంది. అంతటితో ఆగకుండా మహిళ పట్ల దుర్జుల వ్యవహరించడం, భార్యాభర్తలను పోలీస్ స్టేషన్ కు పోలీసు వాహనంలో తరలించడం సంఘటన స్థలంలోని సీసీ ఫుటేజ్ నందు నమోద య్యాయి. సమస్యకు రాజకీయ రంగు పులుము కోవడంతో ఎస్సై అధికార పార్టీ నేతలకు అనుకూలంగా వ్యవహరించారని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. పోలీసుల బెదిరింపులకు భయపడి అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన ఆ బాధిత కుటుంబం గురువారం జాతీయ మానవ హక్కుల కమిషన్ను ఆశ్రయించింది. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం పెద్దలకు, అధికారులకు ఫిర్యాదులు చేశారు. ఈ ఘటనలో వీడియోలు బహిర్గతం కాకూడదని స్థానిక మీడియా ప్రతినిధులను ఎస్సై జనార్ధన్ హెచ్చరించడంపై విమర్శలు వ్యక్తమౌతున్నాయి.

ఫిర్యాదులో ఏముందంటే...

ఇంటి ప్రక్కన నివాసం ఉంటున్న దోగుపర్తి హేరంబరరావు భార్య భువనేశ్వరి ఇంటి కసువు చిమ్మే విషయమై జరిగిన చిన్న వివాదాన్ని స్థానిక అధికార పార్టీ నాయకులు వేటపాలెం ఎస్.ఐ పి.జనార్ధన్ సహకారంతో, దోగుపర్తి హేరంబరావు భార్య చేత పింజల వీర నాగేశ్వరరావు, యోగానంద్, వెంకట్ వినయ్ లు వేధింపులకు గురి చేస్తున్నట్లు తప్పుడు ఫిర్యాదు తీసుకున్న పోలీసులు మమ్మల్ని పదేపదే వేధిస్తున్నారనీ, కేసు నమోదు చేయకుండా ఉండాలంటే 20 వేలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో, కేసుల భయంతో జనవరి 6వ తేదిన వేటపాలెం ఎస్సై పి.జనార్ధన్ చెప్పిన పాముల సత్య మోహన్ కు ఫోన్ పే ద్వారా 20 వేలు పంపినట్లుగా ఆధారాలతో ఫిర్యాదు చేశారు. వేటపాలెం ఎస్సై బాధితులను బెదిరించి పోలీసుల సమక్షంలో ఇంటి మెట్లు బాధితుల చేతనే పగుల కొట్టించారనీ పేర్కొన్నారు.

ఫిబ్రవరి 11వ తేదీ రాత్రి సుమారు గం.07.30 ని.లకు వేటపాలెం ఎస్సై పి.జనార్ధన్ మరి కొంతమంది పోలీస్ లు వచ్చి నన్ను, నా భర్తను అసభ్యకరంగా దూషిస్తూ నా భర్త మీద చేయి చేసుకోవడమే కాకుండా, మద్యం తాగావని నిందలువేస్తూ, నన్ను నా భర్తను పోలీస్ వాహనంలో వేటపాలెం పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి నిర్బంధంగా తెల్ల కాగితాలపై నా భర్త సంతకం తీసుకున్నారని, పోలీసుల బెదిరింపులతో భయపడి ఇల్లు వదిలి వెళ్లిపోయిన దంపతులు రెండు వారాలుగా బంధువుల ఇళ్లలో తలదాచుకున్నట్లు తెలిపారు.ఈ మొత్తం వ్యవహారంలో స్థానిక అధికార

పార్టీ నాయకులు

దోగుపర్తి హేరంబరరావు, అతని భార్య భువనేశ్వరి, దోగుపర్తి భీమయ్య,దోగుపర్తి లీలా, దోగుపర్తి రాజేష్, గడ్డం ప్రసాద్, వుమ్మిటి శంకరరావు, కల్లూరి నాగరాజు, గొల్లప్రోలు కృష్ణ, నాసిక వీరబద్రయ్య, సిద్ది బుచ్చేశ్వరరావులు పోలీస్ ల సహకారంతో వేధింపులకు గురిచేస్తూ, చంపుతామని బెదిరిస్తున్నారనీ, నాభర్త మతి భ్రమించి మాట్లాడాదని, మద్యం తాగాడని సాక్ష్యం చెప్పాలని, వీడియో తీసుకుంటామని నన్ను బెదిరిస్తూ వేధిస్తున్నారనీ, వేటపాలెం స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి.జనార్ధన్ గారిపై, వారి పోలీసు సిబ్బందిపై, ఈ వ్యవహారంలో కుట్ర దారులు అందరిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, వారందరి నుండి మా కుటుంబానికి, మా ఆస్తులకు రక్షణ కల్పించి, అక్రమ కేసుల నుండి మమ్మల్ని కాపాడి రక్షణ కల్పించవలసిందిగాబాధితుని భార్య పింజుల భారతి ఫిర్యాదులో పేర్కొన్నారు.

# కొత్త సంవత్సరంలో బ్యాంక్ కీలక ప్రకటన..

కొత్త సంవత్సరంలో పలు బ్యాంకులు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. ఇప్పటికే కొన్ని బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు పెంచగా.. మరికొన్ని లోన్ వడ్డీ రేట్లను పెంచుతున్నాయి. ఇప్పుడు ఇదే సమయంలో ఒక బ్యాంకు మాత్రం తన కస్టమర్లకు ఒకేసారి రెండు శుభవార్తలు అందించింది. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం. కొత్త సంవత్సరం వేళ ఐడీబీఐ బ్యాంకు.. కీలక ప్రకటన చేసింది. స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల గడువును మరోసారి పొడిగించింది. ఐడీబీఐ 375 రోజులు, 444 రోజుల టెన్యూర్‌తో ఆఫర్ చేస్తున్న స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు- అమృత్ మహోత్సవ్‌లో చేరేందుకు మరికొంత సమయం ఇచ్చింది. ఇంకా ఇదే సమయంలో ఈ స్పెషల్ డిపాజిట్ పథకాల వడ్డీ రేట్లు కూడా 10 బేసిస్ పాయింట్ల మేర పెంచడం మరో శుభవార్త అని చెప్పొచ్చు. ఈ మేరకు బ్యాంకు తన అధికారిక వెబ్‌సైట్‌లో ఈ వివరాలు వెల్లడించింది. 2023 డిసెంబర్ 31తోనే ఈ పథకాల గడువు ముగియగా.. ఇప్పుడు మరో 3 నెలలు అంటే 2024, మార్చి 31 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది.

ఐడీబీఐ ఉత్సవ్ ఎఫ్‌డీ 375 రోజులు..



ఈ 375 రోజుల స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకంపై సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 7.65 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది ఐడీబీఐ బ్యాంకు. రెగ్యులర్, కస్టమర్లకు 7.10 శాతం వడ్డీ అందిస్తోంది. దీంట్లో ముందస్తుగా నగదు ఉపసంహరణ, అకౌంట్ క్లోజ్ ఆప్షన్లు కూడా అందుబాటులో ఉన్నాయి. ఐడీబీఐ ఉత్సవ్ ఎఫ్‌డీ 444 రోజులు.. బ్యాంక్ ఆఫర్ చేస్తున్న మరో స్పెషల్ స్కీమ్ గడువు 444 రోజులు. ఇక ఈ స్కీం గడువును కూడా మరో 3 నెలలు పొడిగించింది. ఇదే సమయంలో దీంట్లో వడ్డీ రేట్లను 10 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో ఇప్పుడు రెగ్యులర్ కస్టమర్లకు 7.25 శాతం వడ్డీ వస్తుంది. గతంలో ఇది 7.15 శాతంగా ఉంది. ఇక్కడ సీనియర్ సిటిజెన్లకు గతంలో 7.65 శాతం వడ్డీ ఉండగా.. ఇప్పుడు అది 7.75 శాతానికి పెరిగింది. ప్రీమెచ్యూర్ విత్‌డ్రాయల్, క్లోజర్‌కు అనుమతి ఉంది. ఇక సాధారణ ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయానికి వస్తే.. ఈ బ్యాంకులో 7 రోజుల నుంచి పదేళ్ల వ్యవధి డిపాజిట్లపై కనిష్టంగా 3 శాతం నుంచి గరిష్టంగా 7 శాతం వరకు వడ్డీ రేట్లు ఉన్నాయి. ఇవి సాధారణ ప్రజలకు కాగా.. సీనియర్ సిటిజెన్లకు 3.50 శాతం నుంచి 7.50 శాతం వరకు వడ్డీ వస్తుంది. నవంబర్ 12 నుంచి ఈ రేట్లు అమల్లో ఉన్నాయి. వీటి కంటే స్పెషల్ డిపాజిట్ స్కీమ్స్‌లో ఎక్కువ వడ్డీ వస్తుందన్న సంగతి తెలిసిందే.

# రిలయన్స్ రూ.3300 కోట్ల పెట్టుబడి..

ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ. 3,300 కోట్లు పెట్టుబడి పెడుతున్నట్లు ప్రకటించిన క్రమంలో ఈ కంపెనీ షేరు రాకెట్‌లా దూసుకెళ్తోంది. మూడు రోజుల్లోనే ఏకంగా 36 శాతం పెరిగింది. ఇవాళ 8 శాతానికిపైగా పెరిగి అప్పర్ సర్క్యూట్ కొట్టింది. మరి ఆ కంపెనీ షేరు మీ దగ్గరుందా?

టెక్స్ టైల్ మేకర్ అలోక్ ఇండస్ట్రీస్ షేర్లు అదరగొడుతున్నాయి. గత మూడు సెషన్లలో ఏకంగా 36 శాతం మేర పెరిగాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఈ కంపెనీలో రూ. 3,300 కోట్ల విలువైన నాన్-కన్వర్టబుల్ రీడీమబుల్ ప్రిఫరెన్షియల్ షేర్‌లను సబ్‌స్క్రైబ్ చేసిన క్రమంలో అలోక్ ఇండస్ట్రీస్ షేరు రాకెట్ లా దూసుకెళ్తోంది. మంగళవారం 20 శాతం మేర పెరిగి అప్పర్ సర్క్యూట్ కొట్టింది. ఇవాళ జనవరి 3వ తేదీన మరో 8 శాతం మేర పెరిగింది. ప్రస్తుతం రూ. 27.95 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ.29.10 కూడా ఈరోజే తాకడం గమనార్హం. ప్రిఫరెన్షియల్ షేర్లు ఆర్ఐఎల్‌కి ప్రైవేట్ ప్లేస్‌మెంట్ ప్రాతిపదికన 9 శాతం డివిడెండ్ రేటుతో జారీ చేసింది అలోక్ ఇండస్ట్రీస్. ప్రిఫరెన్షియల్ షేర్లు కేటాయించిన తేదీ నుంచి 20 సంవత్సరాల కంటే తక్కువ వ్యవధిలో ఎప్పుడైనా సమానంగా రీడీమ్ చేసుకోవచ్చు.

ఎక్స్ఛేంజీల్లో ఇప్పటివరకు 11 కోట్ల షేర్లు చేతులు మారాయి. దీంతో కౌంటర్లో వాల్యూమ్‌లు పెరిగాయి. ఇది నెలవారీ ట్రేడ్ సగటు 4 కోట్ల షేర్ల కంటే చాలా ఎక్కువ. గత నెలలో ఈ స్టాక్ 31 శాతం పెరిగింది. అలోక్ టెక్స్‌టైల్ కంపెనీలో రిలయన్స్ ప్రమోటర్‌గా ఉంది. 2020లో జేఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ తో కలిసి అలోక్ ఇండస్ట్రీస్‌ను కొనుగోలు చేసింది.



సెప్టెంబర్ త్రైమాసికం చివరి నాటికి అలోక్ ఇండస్ట్రీస్‌లో రిలయన్స్ 40.01 శాతం వాటాను కలిగి ఉంది. జేఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కో 34.99 వాటాను కలిగి ఉంది. ప్రమోటర్, ప్రమోటర్ గ్రూప్, గ్రూప్ కంపెనీలు పై లావాదేవీపై ఆసక్తి చూపడం లేదని రిలయన్స్ పేర్కొంది. అలోక్ ఇండస్ట్రీస్ హోమ్ టెక్స్‌టైల్స్, అపెరల్ ఫ్యాబ్రిక్స్, గార్మెంట్స్, పాలిస్టర్ నూలు తయారు చేస్తుంది. కాటన్, పాలిస్టర్ వర్టికల్స్ రెండింటికీ ఏకీకృత వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తోంది. రెండో త్రైమాసికంలో అలోక్ ఇండస్ట్రీస్ కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం ఏడాది ప్రాతిపదికన 20 శాతం తగ్గి రూ.1,359 కోట్లకు చేరుకుంది. గత ఏడాది రూ. 191 కోట్లుగా ఉన్న నష్టం, ఈ త్రైమాసికంలో రూ.175 కోట్లకు తగ్గింది. అయితే కంపెనీ రూ.19.22 కోట్ల నుంచి రూ. 46.18 కోట్లకు రెండింతలు పెరిగింది.

# మళ్లీ పొడిగింపు..

హోం లోన్లు తీసుకోవాలనుకునే వారికి దిగ్గజ ప్రభుత్వ బ్యాంక్.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి అదిరిపోయే శుభవార్త అందించింది. ఇప్పటికే హోం లోన్లపై డిస్కౌంట్ అందిస్తూ స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తుండగా డిసెంబర్ 31తో ఈ గడువు ముగిసింది. ఇప్పుడు మరోసారి ఈ గడువు పొడిగించడం విశేషం. ప్రభుత్వ రంగానికి చెందిన దిగ్గజ బ్యాంకు.. ఎస్‌బీఐ గుడ్‌న్యూస్ చెప్పింది. స్పెషల్ హోం లోన్ క్యాంపెయిన్ గడువు పొడిగిస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. దీని కింద హోం లోన్లు తీసుకోవాలనుకునే వారికి వడ్డీ రేట్లలో గరిష్టంగా 65 బేసిస్ పాయింట్ల వరకు రాయితీ అందిస్తుంది. అంతకుముందు ఈ గడువు 2023, డిసెంబర్ 31తో ముగియగా ఇప్పుడు దీనిని 2024, జనవరి 31 వరకు పొడిగించింది. ఈ డిస్కౌంట్ ఆఫర్ అన్ని రకాల హోం లోన్లపై, ఫ్లెక్సీపే,




ఈ క్యాంపెయిన్ కింద వడ్డీ రేట్లలో తగ్గింపు సిబిల్ స్కోరుపై ఆధారపడి ఉంటుంది. మెరుగైన క్రెడిట్ స్కోరు ఉన్న వారికి వడ్డీ రేటు రాయితీ ఎక్కువ ఉంటుందని చెప్పొచ్చు.

సిబిల్ స్కోరు 750 నుంచి 800 మధ్య ఉన్న వారికి తగ్గింపు లేకుండా హోం లోన్ వడ్డీ రేటు 9.15 శాతంగా ఉండగా.. ఆఫర్ కింద 55 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ తగ్గుతుంది. అంటే వీరికి 8.60 శాతం వడ్డీకే లోన్ వస్తుందని చెప్పొచ్చు. సిబిల్ స్కోరు 700 నుంచి 749 గా ఉంటే హోం లోన్ వడ్డీ రేట్లలో ఏకంగా 65 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ తగ్గింపు ఉంది. తగ్గింపు లేకుండా వీరికి గృహ రుణాలపై వడ్డీ 9.35 శాతంగా ఉండగా.. ఆఫర్‌తో 8.70 శాతానికే వస్తుంది. ఇంకా 650 నుంచి 699 మధ్య సిబిల్ స్కోరు ఉంటే వీరికి ఎలాంటి తగ్గింపు లేదు. వీరికి గృహ రుణాలపై వడ్డీ రేటు 9.45 శాతంగా ఉంది. ఇక సిబిల్ స్కోరు 550-649 మధ్య ఉన్న వారికి ఏకంగా 9.65 శాతం వరకు వడ్డీ ఉండటం గమనార్హం. ఇక సిబిల్ స్కోరు 151-200 ఉన్న వారికి కూడా వడ్డీ రేట్లలో 0.65 శాతం తగ్గింపు ఉంది. వీరికి 8.70 శాతం వడ్డీకి హోం లోన్ వస్తుంది. ఇక రెగ్యులర్ హోం లోన్లపై లోన్ మొత్తం నగదులో 0.35 శాతం ప్లస్ జీఎస్టీ ప్రాసెసింగ్ ఫీజుగా ఉంది. ఇది కనిష్టంగా రూ. 2000 ప్లస్ జీఎస్టీగా ఉండగా.. గరిష్టంగా రూ. 10 వేలు ప్లస్ జీఎస్టీగా ఉంది.

# రైల్వేస్ నుంచి సూపర్ యాప్..

భారతీయ రైల్వే కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టనుంది. రైల్వే సేవలన్నింటినీ ఒకే చోట అందించేందుకు సిద్ధమవుతోంది. దీని కోసం ఒక సూపర్ యాప్‌ను అభివృద్ధి చేస్తోంది. అయితే.. దీంట్లో ఏమేం సేవలు ఉండబోతున్నాయి.. రైల్వేస్ ఏం చేయబోతోంది తెలుసుకుందాం.

ట్రైన్ టికెట్లకు సంబంధించి బుక్ చేసుకునేందుకు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతుంటారన్న సంగతి తెలిసిందే. టికెట్లు అందుబాటులో ఉండకపోవడం, రిజర్వేషన్ బుక్ కాకపోవడం, కన్ఫర్మేషన్‌కు టైమ్ పట్టడం, ఫిర్యాదుల కోసం ఒకటి.. జనరల్ టికెట్ల కోసం ఒకటి.. ఇలా ఎన్నో యాప్స్ ఉంటాయి. టికెట్లను బుక్ చేసుకునేందుకు ఒక యాప్.. ఫిర్యాదులు నమోదు చేసుకునేందుకు మరొక యాప్.. సాధారణ టికెట్స్ తీసుకునేందుకు ఒక యాప్..




ఇంకా ట్రైన్ రన్నింగ్ స్టేటస్, స్టేటస్ చెక్ చేసుకునేందుకు రైల్వేతో పాటు ఎన్నో యాప్స్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్నాయి. అయితే ఇప్పుడు ఈ సేవలన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చేందుకు సిద్ధమవుతోంది భారతీయ రైల్వే. దీని కోసం ఒక సూపర్ యాప్‌ను కూడా అభివృద్ధి చేస్తోంది. భారతీయ రైల్వేకు సంబంధించినటువంటి అన్ని రకాల సేవల్ని ఒకే చోట అందించడమే ఈ యాప్ ముఖ్య ఉద్దేశం అని చెప్పొచ్చు. దీని కోసం రైల్వే శాఖ రూ. 90 కోట్ల వరకు వెచ్చించనున్నట్లు పేర్కొంది ఎకనామిక్ టైమ్స్. రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్ దీనిని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిసింది. దీనితో యూజర్లు.. ఇకపై ఎక్కువ యాప్స్ డౌన్‌లోడ్ చేసుకునే ఇబ్బంది ఉండదని.. రైల్వే సంబంధిత సర్వీసులన్నీ ఒకే చోట లభిస్తాయని తెలిపాయి రైల్వే వర్గాలు. యూజర్ల ఫీడ్ బ్యాక్ ఆధారంగా యాప్‌ను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని పేర్కొన్నా యి. ప్రస్తుతం ట్రైన్ టికెట్స్ బుకింగ్ కోసం రైల్ కనెక్ట్ యాప్ ఒక్కటే ఉంది. దీనికి మిలియన్స్ కొద్దీ డౌన్‌లోడ్లు ఉన్నాయి. ఇంకా.. రైల్ మదద్ యాప్స్ కూడా వేలాది మంది డౌన్‌లోడ్స్ చేసుకున్నారు. ఈ సూపర్ యాప్ గనుక అందుబాటులోకి వస్తే.. ఇక మీదట ఆయా యాప్స్ డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన అవసరమే ఉండదు. ఇంకా ఐఆర్‌సీటీసీ అందిస్తున్న విమాన టికెట్ బుకింగ్, ఫుడ్ డెలివరీ వంటి సేవలు కూడా దీంట్లోనే లభిస్తాయి. దీనిని ఎప్పుడు తీసుకొస్తారనేదానిపై మాత్రం స్పష్టత లేదు.

# జపాన్ భూకంపంలో 62 మంది మృతి.. మరిన్ని భూకంపాలు వస్తాయని హెచ్చరికలు

భారీ భూకంపం, ఆ తర్వాత చోటు చేసుకున్న ప్రకంపనలు జపాన్‌ను అతలాకుతలం చేశాయి. ఈ ఘటనలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోగా.. వందల మంది గాయాల పాలయ్యారు. ఇక జపాన్‌లో భూకంప సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటివరకు 62 మృతదేహాలు బయటపడగా.. 3 వందలకుపైగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇక మరిన్ని భూకంపాలు జపాన్‌పై విరుచుకుపడతాయని హెచ్చరికలు జారీ చేశారు. కొత్త సంవత్సరం వేళ జపాన్‌లో ప్రకృతి సృష్టించిన విలయం అంతా ఇంతా కాదు. 155 సార్లు ప్రకంపనలు రావడంతో జపాన్ మొత్తం వణికిపోయింది. ఈ జపాన్ ప్రకృతి విపత్తులో ఇప్పటివరకు 62 మంది మంది నిరాశ్రయులుగా మారినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం వారి కోసం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని.. అందులో ఆశ్రయం పొందుతున్నారని వివరించారు. ఇక సముద్ర తీర ప్రాంతంలోని సుజు పట్టణంలో దాదాపు 90 శాతం ఇళ్లు పూర్తిగా ధ్వంసమైనట్లు పట్టణ మేయర్ మషురో ఇజుమియా వెల్లడించారు. జనవరి 1వ తేదీ కొత్త ఏడాది రోజున జపాన్‌లో రిక్టర్ స్కేల్‌పై 7.6 తీవ్రతతో వచ్చిన భారీ భూకంపానికి ఇషికావా ప్రిఫెక్చర్ తీవ్రంగా ప్రభావితం అయింది. ముఖ్యంగా నోటో ద్వీపకల్పం తీవ్రంగా దెబ్బతింది. వేలాది భవనాలు కుప్పకూలిపోగా.. మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఇంకా కొన్ని ఇళ్లు మంటల్లో కాలిపోయాయి. భూకంపం సంభవించి 3 రోజులైనా ఇప్పటికీ



మృతి చెందారు. భవనాలు కుప్పకూలాయి. రోడ్లు పగుళ్లు వచ్చాయి. జనజీవనం మొత్తం స్తంభించిపోయింది. ఇప్పటికే సహాయక సిబ్బంది అహర్నిషలు శ్రమిస్తూ శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక గాయపడిన వారిని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారితో ఆస్పత్రులు నిండిపోతున్నాయి.

కొన్ని చోట్ల తాగునీరు, ఆహారం, కరెంట్ సరఫరా లేక జనం తీవ్ర అవస్థలు పడుతున్నారు. జపాన్ భూకంపం ధాటికి మృతుల సంఖ్య క్రమంగా పెరుగుతూనే ఉంది. ఇప్పటి వరకు 62 మంది మృత దేహాలను అధికారులు గుర్తించగా.. భవనాల శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ మృతుల సంఖ్య మరింత పెరుగుతుంది. ఇప్పటివరకు 300 మందికిపైగా ప్రజలు గాయపడినట్లు అధికారులు తెలిపారు. వారిలో 20 మంది పరిస్థితి తీవ్ర విషమ పరిస్థితిలో ఉన్నట్లు చెప్పారు. దాదాపు 32 వేల చాలా మంది సాయం కోసం ఎదురు చూస్తున్నారని స్వయంగా జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా బుధవారం తెలిపారు. వారిని రక్షించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

పోలీసులు, ఫైర్ సిబ్బంది, ఇతర సహాయక విభాగాలు అన్నీ క్షేత్ర స్థాయిలో ముమ్మరంగా సహాయక కార్యక్రమాల్లో మునిగిపోయినట్లు జపాన్ ప్రధాని వెల్లడించారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే తమ తొలి లక్ష్యమని చెప్పారు. అందుకోసం రాత్రింబవళ్లు సహాయక సిబ్బంది కష్టపడుతున్నారని తెలిపారు. మరోవైపు జపాన్‌లో బుధవారం భారీ వర్షం పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని ప్రజలను అప్రమత్తం చేసింది. దీంతోపాటు మరిన్ని భూకంపాలు వచ్చే ప్రమాదం ఉందని తీవ్ర హెచ్చరికలు చేసింది. దీంతో తాజాగా హెచ్చరికలతో జపాన్ వాసులు వణికిపోతున్నారు.

# అసలు ఆర్టికల్ 370 ఏంటి.. దాన్ని ఎందుకు ప్రవేశపెట్టారు.. ఎందుకు రద్దు చేశారు?

ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన అంశంపై తాజాగా సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. అది రాజ్యాంగ బద్ధమే అని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే అసలు ఈ ఆర్టికల్ 370 అంటే ఏంటి. దాన్ని ఎందుకు ప్రవేశపెట్టారు. ఆ తర్వాత దాన్ని ఎందుకు తొలగించారు. ఆర్టికల్ 370 అమలులో ఉన్నపుడు జమ్మూ కాశ్మీర్ ప్రాంతానికి ప్రత్యేక ప్రతిపత్తి ఉండేది. ఆర్టికల్ 370 రద్దు చేయకముందు దేశంలోని మిగితా రాష్ట్రాల కంటే జమ్మూ కాశ్మీర్‌కు కొన్ని ప్రత్యేకతలు ఉండేవి. అయితే భారత్‌లో అంతర్భాగమైన జమ్మూ కాశ్మీర్ కూడా దేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఉండాలనే క్రమంలో కేంద్ర ప్రభుత్వం 2019 లో ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. అయితే ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిని విచారణ జరిపిన కోర్టు.. తాజాగా ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగ బద్ధమేనని స్పష్టం చేస్తూ తీర్పు వెలువరించింది. 2019 ఆగస్టు 5న, భారత హోం మంత్రి అమిత్ షా జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఏ లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇదే సమయంలో జమ్మూకాశ్మీర్ రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతాలుగా రెండు ప్రాంతాలుగా విభజించారు. అయితే, జమ్మూకాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370, 35ఏ లను రద్దు చేసిన తర్వాత ప్రజలు, రాజకీయ వర్గాల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. ఈ రద్దును సమర్థించేవాళ్లు ఉన్నారూ.. వ్యతిరేకించే వాళ్లూ కూడా ఉన్నారు. ఇదే విషయం గురించి పలు రాజకీయ పార్టీలు, పలువురు ప్రజలు ఆర్టికల్ 370 రద్దును ఎత్తిచూపుతూ.. అనేక అంశాలు, ప్రశ్నలను లేవనెత్తుతూ న్యాయస్థానాలను ఆశ్రయించారు. అసలు ఈ ఆర్టికల్ 370 అంటే ఎమిటి? దానిని ఎందుకు తీసుకువచ్చారు? జమ్మూకాశ్మీర్, ఆర్టికల్ 370కి ఉన్న సంబంధమేంటి? రద్దు తర్వాత ఇంకా రచ్చ ఎందుకు కొనసాగుతోంది? అనే ఈ తరహా ప్రశ్నలు మీకు వచ్చే వుంటాయి.

ఆర్టికల్ 370 ని ఎప్పుడు ప్రవేశపెట్టారు

బ్రిటీష్ పాలన నుంచి 1947 లో భారత్ విముక్తి పొందిన తర్వాత దేశంలో చాలా చిన్న చిన్న రాజ్యాలు ఉండేవి. ఈ క్రమంలోనే వాటన్నింటినీ భారత యూనియన్‌లో కలిపేందుకు అప్పటి భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే జమ్మూ కాశ్మీర్‌ను కూడా భారత్ యూనియన్‌లో కలపడానికి ఆ సమయంలో జమ్మూ కాశ్మీర్‌ను పాలిస్తున్న రాజులు మహారాజా హరి సింగ్.. కొన్ని షరతులు విధించారు. ఇందులో భాగంగానే 3 అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ యాక్సెషన్‌పై సంతకం చేశారు. అందులో మొదటిది విదేశీ వ్యవహారాలు రెండోది రక్షణ.. మూడోది కమ్యూనికేషన్స్. ఈ క్రమంలోనే 1948 మార్చిలో జమ్మూ కాశ్మీర్‌లో మహారాజా హరి సింగ్ తాత్కాలిక ప్రభుత్వాన్ని నియమిం చారు. ఆ సమయంల షేక్ అబ్దుల్లా ప్రధానమంత్రిగా ఉన్నారు. ఆ తర్వాత జూలై 1949 లో షేక్ అబ్దుల్లా తోపాటు మరో ముగ్గురు భారత రాజ్యాంగ సభలో చేరి జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక హోదాపై చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే విధంగా పలు అంశాలతో షేక్ అబ్దుల్లా రూపొందించిన ఆర్టికల్ 370 ని ఆమోదించారు. ఆర్టికల్ 370 ప్రకారం రక్షణ, విదేశీ వ్యవహారాలు, ఫైనాన్స్ అండ్ కమ్యూనికేషన్ల విషయంలో మినహా జమ్మూ కాశ్మీర్‌లో దేశంలో అమలయ్యే చట్టాలను వర్తింపజేయడానికి పార్లమెంటుకు తప్పనిసరిగా జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వ ఆమోదం అవసరం అవుతుంది. అంటే భారత పార్లమెంటు ఆమోదించిన ఏ చట్టమైనా జమ్మూ కాశ్మీర్‌లో అమలు చేయాలన్నా స్థానిక ప్రభుత్వం నుంచి ఆమోదం అవసరం ఉంటుంది. వీటితోపాటు జమ్మూ కాశ్మీర్ ప్రజలకు కొన్ని రక్షణలు కల్పించారు. భారత రాజ్యాంగంతో పాటు జమ్మూ కాశ్మీర్‌కు మరో ప్రత్యేక రాజ్యాంగం కూడా ఉంటుంది. జమ్మూ కాశ్మీర్ పౌరుల పౌరసత్వం, ఆస్తి యాజమాన్యం, ప్రాథమిక హక్కుల చట్టం మిగిలిన భారత పౌరులతో పోల్చితే భిన్నంగా ఉంటుంది. ఈ ఆర్టికల్ 370 ప్రకారం ఇతర రాష్ట్రాలకు చెందినవారు జమ్మూ కాశ్మీర్‌లో ఆస్తిని కొనుగోలు చేయలేరు. ఇక జమ్మూ కాశ్మీర్‌లో ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటించే అధికారం కూడా కేంద్రానికి ఉండదు.

ఆర్టికల్ 370తో వివాదాలు ఎందుకు?

భారత్ పాక్ విడిపోయిన తర్వాత కూడా జమ్మూ కాశ్మీర్‌ను సొంతం చేసుకోవాలని పాకిస్థాన్ అనేక ప్రయత్నాలు చేసినా అవి ఫలించలేదు. ఆర్టికల్ 370 అంగీకారం తర్వాత కొన్ని షరతులతో జమ్మూ కాశ్మీర్ భారత్‌లో విలీనం అయింది. ఆ తర్వాత నుంచి భారత్-పాక్‌ల మధ్య ఘర్షణ మరింత పెరిగింది. అయితే భారత్‌లో జమ్మూ కాశ్మీర్ అంతర్భాగం అయినా.. భారత చట్టాలు అక్కడ అమలు కాకపోవడంతో చాలా మంది దీన్ని వ్యతిరేకిస్తూ ఉన్నారు. దేశంలో ఉండే ప్రజలందరికీ ఒకే రకమైన హక్కులు, అధికారాలు ఉండాలనే వాదనలు తీవ్రంగా వినిపిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 సహా ఇతర చట్టాలను రద్దు చేయాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. జమ్మూ కాశ్మీర్ అభివృద్ధికి ఆర్టికల్ 370 అడ్డుగా ఉందని మరికొందరు వాదిస్తున్నారు.

ఆర్టికల్ 370 రద్దు.. దాని తర్వాతి పరిణామాలు ఏమిటి?

2018 సార్వత్రిక ఎన్నికలకు ముందు తాము మళ్లీ అధికారంలోకి వస్తే జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేస్తామని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత జమ్మూ కాశ్మీర్ ప్రజల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని పేర్కొంటూ 2019 ఆగస్టు 5 వ తేదీన ఆర్టికల్ 370 ని రద్దు చేస్తున్నట్లు సంచలన ప్రకటన చేసింది. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 370, ఆర్టికల్ 35 ఏలను రద్దు చేస్తున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన తర్వాత స్థానిక ప్రజలు, పార్టీల నుంచి మాత్రమే కాకుండా దేశంలోని అనేక ప్రాంతాలు, రాజకీయ నాయకులు, మేధావుల నుంచి తీవ్ర భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఆర్టికల్ 370 ని రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని కొంతమంది స్వాగతించగా.. మరికొందరు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో ఆర్టికల్ 370 రద్దును సవాలు చేస్తూ వివిధ అంశాలను ప్రస్తావిస్తూ ఎంతో మంది న్యాయస్థానాలను ఆశ్రయించారు. ఈ అన్ని పిటిషన్లను కలిపి సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. ఆర్టికల్ 370 రద్దు అంశంపై సుప్రీంకోర్టులో మొత్తం 23 పిటిషన్లు దాఖలు కాగా.. వాటన్నింటినీ కలిపి సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం సుదీర్ఘ విచారణ జరిపి తాజాగా తీర్పును వెలువరించింది.

# ఇలా చేస్తే తగ్గుతుంది..!



కొన్నిసార్లు.. ఏదో బరువు మోసినట్లు, మెడపై ఒత్తినట్లు.. మెడ నుంచి భుజాల వరకూ నొప్పి వస్తూ ఉంటుంది. ఇలా ఉంటే.. ఏ పని చేసుకోలేరు, చిన్న బరువు ఎత్తినా ఇబ్బందిగా ఉంటుంది. అదే పనిగా కంప్యూటర్ ముందు కూర్చొన్నా, వంటగదిలో గంటల కొద్దీ నిలబడి పనిచేసినా ఈ నొప్పి వస్తుంటుంది. ఈ నొప్పి నుంచి ఎలా ఉపశమనం పొందాలో ఈ స్టోరీలో చూద్దాం.

కుర్చీలో నిటారుగా కూర్చోవాలి. చేతులను అలాగే ఉంచి, భుజాలతో చెవులను తాకుతున్నట్లుగా చేయాలి. అలా 10-20 సార్లు చేయండి. ఆ తర్వాత నిటారుగా కూర్చొని మెడ వంచి తల భుజానికి ఆనేలా కొన్ని సెకన్లపాటు ఉంచాలి. ఇరువైపులా కొద్దిసేపు ఇలా చేస్తే నొప్పి నుంచి కొంత ఉపశమనం లభిస్తుంది.

నొప్పి ఎక్కువగా ఇబ్బంది పెడుతుంటే.. పని పక్కన పెట్టి, కొంచెం సేపు పడుకొని విశ్రాంతి తీసుకోండి. ఇంకా తగ్గకపోతే.. ఏదైనా క్లాత్‌లో ఐస్ క్యూబ్స్ వేసుకుని నొప్పి ఉన్న ప్రాంతంలో అద్ది ఉంచండి. 10-20 నిమిషాలు ఉంచితే నొప్పి దూరమవుతుంది. రోజులో కనీసం 3-4 సార్లు ఇలా చేస్తే నొప్పి కొంత తగ్గుతుంది.

చేతులను ముందుకు చాచి, ఒక్కో చేతిని సవ్య, అపసవ్య దిశల్లో సర్కిల్‌లో తిప్పాలి. ఇలా 5-10 నిమిషాలు చేసినా ఉపశమనం దొరుకుతుంది. %ంష్ట్రశీబ్రీఎవతీ జూఖఅఅ మెడ నుంచి భుజం వరకు నొప్పి ఇబ్బంది పెడుతుంటే.. చేతులను పక్కకీ, ముందుకీ చాచండి.. ఆ తర్వాత కిందకి దించండి. కుర్చీలో మెడను వెనక్కి వాల్చినట్లు కూర్చున్నా మంచిదే.

శరీరం అలసి పోయినా.. ఏదో పొడుస్తున్నట్లుగా ఈ నొప్పి వస్తుందని నిపుణులు అంటున్నారు. అదే పనిగా కూర్చొని లేదా నిల్చొని ఉంటున్నామని అనిపిస్తే మధ్య మధ్యలో




నడవడం, కాసేపు చేతులు, మెడ స్ట్రెచింగ్ వంటివి చేస్తే ఈ సమస్య ఉండదు. గోరువెచ్చని నీటిలో కాస్త కళ్లుప్పు వేసుకొని స్నానం చేసినా వాపు కారణంగా వచ్చే నొప్పు తగ్గుతుంది. లేదూ వేడినీటి కాపడమైనా సరిపోతుం ది. అయితే నేరుగా చర్మంపై పెట్టకండి. ఏంత చేసిన నొప్పి తగ్గకపోతే.. డాక్టర్‌ను సంప్రదిం చడం మేలు.

# చలికాలంలో వెల్లుల్లి తింటే..



చలికాలంలో డైట్‌లో చేంజెస్ చేయడం చాలా ముఖ్యం. కొన్ని ఫుడ్స్ తీసుకుంటే ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు. అందులో భాగంగా వెల్లుల్లి తినడం ఎందుకు ముఖ్యమో తెలుసుకుందాం.

చలికాలంలో వెల్లుల్లి తింటే చాల సమస్యలు దూరమవుతాయి. వెల్లుల్లిలో జలుబు, ఫ్లూ వంటి సమస్యలని దూరం చేసే ఎన్నో లక్షణాలు ఉన్నాయి. వెల్లుల్లిలో ఉండే కొన్ని పోషకాలు ఇమ్యూనిటీని బలంగా చేస్తాయి. దీంతో చాలా ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. అవేంటో తెలుసుకోండి.



వెల్లుల్లిలోని పోషకాలు.. వెల్లుల్లిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు సాయపడతాయి. అల్లిసిన్ అనే సమ్మేళనం కూడా ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్స్ నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు. వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. దీంతో ఫ్రీ రాడికల్స్ నుండి శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడి ఇమ్యూనిటీని పెంచుతాయి.


జలుబు, ఫ్లూ.. చలికాలంలో జలుబు, దగ్గు వంటి సమస్యలతో చిన్నపిల్లలే కాకుండా పెద్దలు కూడా బాధపడుతుంటారు. అలాంటి వారు రెగ్యులర్‌గా వెల్లుల్లిని తినాలి. వెల్లుల్లిని పచ్చళ్ళ, కూరల్లో కలపి తింటే ఇమ్యూనిటీ పెరిగి జలుబు దూరమవుతుంది.

శరీర ఉష్ణోగ్రత పెరగడం.. వెల్లుల్లిలో వేడి పుట్టించే గుణాలు ఉన్నాయి. ఇవి శరీర ఉష్ణోగ్రతని పెంచి చలిని తగ్గిస్తుంది. వెల్లులి తీసుకుంటే రక్త ప్రసరణ పెరుగుతుంది. ఇది చేతులు, కాళ్ళకి వెచ్చదనాన్ని అందించి జలుబు నుండి ఉపశమనం అందుతుంది.

గుండె ఆరోగ్యం.. చలికాలంలో వెల్లుల్లి రసం తీసుకుంటే వ్యాధులని తగ్గించి గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తపోటుని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్తప్రసరణ మెరుగ్గా ఉంటుంది. చలికాలంలో గుండెపోటు, ఇతర సమస్యలు దూరమవుతాయి.

ఇమ్యూనిటీ.. వెల్లుల్లిలోని అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, ఇమ్యునోమోద్యులేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెరుగుతుంది. కాబట్టి, చలికాలంలో వెల్లుల్లి తినడం మంచిది. జీర్ణరసాలు, ఎంజైమ్స్ ఉత్పత్తిని ప్రేరేపించడంలో సాయపడుతుంది. ఆహారాన్ని జీర్ణం చేయడం, పోషకాలను గ్రహించడాన్ని సులభతరం చేస్తుంది. దీంతో ఆహారం నుండి అవసరమైన పోషకాలు శరీరానికి అందుతాయి.

# ఈ జాగ్రత్తలు కచ్చితంగా తీసుకోవాలి







మేకప్ అంటే అమ్మాయిలకు ఎంతిష్టమో స్పెషల్‌గా చెప్పనవరం లేదు. పార్టీలు, ఫంక్షన్స్ ఉన్నప్పుడైతే మేకప్ తప్పని సరి. ఇష్టంతోనే కాదు.. కొందరు వృత్తిలో భాగంగానూ రోజూ మేకప్ వేసుకోవలసి ఉంటుంది. రోజూ మేకప్ వేసుకుంటే.. అది చర్మంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మేకప్ ఉత్పత్తుల్లో కెమికల్స్ కారణంగా చర్మం దెబ్బతింటుంది. మేకప్ కారణంగా చర్మం పొడిబారడం, మొటిమలు, వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడం వంటి సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. ప్రీ, పోస్ట్ మేకప్ తీసుకుంటే.. మేకప్ నుంచి చర్మాన్ని రక్షించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. చర్మాన్ని మేకప్ నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

సరైన బేస్ ఎంచుకోండి..

మీ రు మేకప్ వేసుకునేముందు, చర్మానికి సరైన బేస్ అప్లై చేయడం చాలా ముఖ్యం. పగటిపూట.. ఫౌండేషన్, క్రీమ్‌ను ధరించే ముందు ప్రైమర్ లాంటి ముగింపుని ఇచ్చే మాయిశ్చరైజర్‌లు, సన్‌స్క్రీన్‌లు అప్లై చేసుకోవడం చాలా ముఖ్యం. సాయంత్రం పూట మేకప్ వేసుకుంటుంటే.. నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌లను ఉపయోగించి చర్మాన్ని హైడ్రేట్ చేయడం ముఖ్యం, దాని తర్వాత.. మేకప్ ఎక్కుసేపు ఉండటానికి.. జెల్ ఆధారిత ప్రైమర్‌ను అప్లై చేయండి.

మేకప్ ఉత్పత్తులకు రంగు, సువాసన ఇవ్వడానికి వాటిలో విషపూరితమైన కెమికల్స్ వాడే అవకాశం ఉంది. ఈ కెమికల్స్ మీ చర్మానికి హాని చేస్తాయి. మీ మేకప్ ఉత్పత్తులలో హానికరమైన కెమికల్స్ లేకుండా జాగ్రత్తపడండి. పారాబెన్స్, ఫార్మాల్డిహైడ్, పాదరసం, థాలేట్స్, సీసం, సమ్మేళనాలు ఎండోక్రైన్ వ్యవస్థలు, సంతానోత్పత్తికి అంతరాయం కలిగిస్తాయి. ఈ కెమికల్స్ కారణంగా.. క్యాన్సర్ ముప్పు కూడా పెరుగుతుంది. మీరు సాధ్యమైనంత వరకు సహజ ఉత్పత్తులు వాడటానికి ప్రయత్నించండి. మీ చర్మానికి మాత్రమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా సురక్షితమైన మేకప్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం.

మేకప్ బ్రష్‌లను శుభ్రం చేయండి.. మేకప్ అప్లై చేయడానికి ఉపయోగించే బ్రష్‌లు, స్పాంజ్‌లు, అప్లికేటర్‌లను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీ మేకప్ బ్రష్‌లను యాంటిసెప్టిక్ లిక్విడ్ సబ్బుతో డీప్ క్లీన్ చేయాలి. బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్ ఉపయోగించి స్పాంజ్‌లను శుభ్రం చేసుకోవాలి. స్పాంజ్‌లను బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవచ్చు. ఇవి స్పాంజ్‌ల నుంచి కన్సీలర్, ఫౌండేషన్ మరకలను తొలగిస్తుంది. ప్రతిరోజూ మేకప్ వేసుకునే వారు.. వారానికి రెండుసార్లు మేకప్ బ్లష్‌లను శుభ్రం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బ్రష్‌లు, స్పాంజ్‌లను ఆరబెట్టడానికి హెయిర్‌డ్రైర్‌ను ఉపయోగించవచ్చు.

మేకప్ శుభ్రంగా రిమూవ్ చేయండి.. మేకప్‌ను సరిగ్గా రిమూవ్ చేయకపోతే.. చర్మ సమస్యలు ఎదురవుతాయి. మేకప్ తొలగించుకునే క్రమంలో రిమూవర్ ఉపయోగించినా.. గట్టిగా రుద్దుతూ మరీ శుభ్రం చేసుకుంటారు కొంతమంది. అయితే ఇలా చేయడం వల్ల చర్మం డ్యామేజ్ అయ్యే ప్రమాదమే ఎక్కువ అంటున్నారు నిపుణులు. అందుకే నెమ్మదిగా తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చర్మానికి జిడ్డుగా అతుక్కుపోయిన మేకప్‌ను ముందుగా కరిగించాల్సి ఉంటుంది. ఇందుకోసం మేకప్‌ను తొలగించే క్లెన్సర్లు బయట దొరుకుతాయి. కాస్త ఎక్కువగా మేకప్ వేసిన భాగంలో ఈ కాటన్‌ని కొన్ని సెకన్ల పాటు అలాగే ఉంచాలి. ఇలా చేయడం వల్ల మేకప్ కరిగిపో తుంది. అప్పుడు తొలగించడం సులభమవు తుంది. ఆ తర్వాత. . ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను చేతు ల్లోకి తీసుకొని ముఖా నికి, మెడకు బాగా పట్టించి 2-3 నిమిషాల తర్వాత కాటన్ ప్యాడ్లతో తుడిచేసుకుంటే సరి. లిప్‌స్టిక్‌ను సైతం కొబ్బరినూనెతో ఇలాగే తొలగించుకోవచ్చు. కొన్ని రకాల మేకప్ రిమూవర్స్ చర్మంలోని సహజ సిద్ధమైన నూనెల్ని తొలగిస్తాయి. ఇలాంట ప్పుడు మేకప్ తొలగించుకొని, ముఖం శు భ్రం చేసు కున్న తర్వాత చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం తప్పనిసరి. ఇక పెదాలకు లిప్‌బామ్, కళ్లకు ఐ క్రీమ్.. వంటివీ ఆయా భాగాల్ని తేమగా ఉంచేందుకు తోడ్పడతాయి.

# ముఖం మెరుస్తుందట..







ముఖం అందంగా కనిపించాలని చాలా మంది రోజ్‌వాటర్ రాస్తుంటారు. కానీ, అందులో బంగాళాదుంప రసం కలిపి ముఖానికి రాస్తే మరింత కాంతివంతంగా మారుతుంది. పూర్తి వివరాలు తెలుసుకోండి. ఈ రెండింటిని కలిపి రాస్తే మొటిమలు, మచ్చలు తగ్గి ముఖం మెరుస్తుందట.. సాధారణంగా ముఖంపై మచ్చలు పోగొట్టి అట్రాక్టివ్‌గా కనిపించాలంటే బంగాళాదుంప రసం హెల్ప్ చేస్తుంది. దీని వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్, విటమిన్స్ చర్మాన్ని చక్కగా కనిపించేలా చేస్తాయి.

బంగాళాదుంప, రోజ్‌వాటర్..

బంగాళాదుంప రసం, రోజ్ వాటర్ కలిపి ముఖానికి అప్లై చేస్తే చర్మానికి మేలు జరుగుతుంది. అవేంటి? ఈ రెండింటిని కలిపి ఎలా అప్లై చేయాలి. వీటి వల్ల కలిగే లాభాలు ఏంటో పూర్తిగా తెలుసుకోండి.

మొటిమలు.. ఈ రెండింటిని కలిపి రాస్తే ముఖంపై మొటిమల సమస్య కూడా తగ్గుతుంది. రెండింటిని బాగా కలిపి ముఖానికి అప్లై చేసి తర్వాత సాధారణ నీటితో కడగాలి. ఇలా చేస్తే మొటిమల సమస్య తగ్గుతుంది.

పిగ్మంటేషన్.. మీ చర్మం నల్లగా ఉంటే బంగాళాదుంప రసం, రోజ్ వాటర్ రెండూ కూడా డార్క్ స్కిన్‌ని దూరం చేస్తుంది. చర్మం నల్లబడడం, పిగ్మంటేషన్ రెండింటిని దూరం చేస్తాయి. ఇందుకోసం రెండింటిని కలిపి చర్మానికి అప్లై చేసి 10 నుండి 15 నిమిషాల పాటు అలానే ఉంచి చర్మాన్ని క్లీన్ చేయండి. ఇక చర్మంపై ఏర్పడిన మచ్చల్ని తగ్గించడంలోనూ రోజ్ వాటర్, బంగాళాదుంప జ్యూస్ హెల్ప్ చేస్తుంది. ఈ రెండింటిని ఓ గిన్నెలో కలిపి అందులోనే పసుపు రాయండి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి 20 నిమిషాల తర్వాత ముఖాన్ని క్లీన్ చేస్తే మచ్చలు తగ్గి ముఖం కాంతివంతంగా మారతుంది.



# ఈ స్నాక్స్ తింటే.. బరువు కంట్రోల్‌లో ఉంటుంది..!

శీతాకాలంలో కొంతమంది బరువు పెరుగుతుంటారు. వాతావరణం చల్లగా ఉండటం, చలి వంటి కారణాల వల్ల.. వ్యాయమం చేయడానికి చాలామంది బద్ధకిస్తూ ఉంటారు. అంతేకాదు, ఈ సీజన్‌లో జీవక్రియ పనితీరు నెమ్మదిస్తుంది. దీంతో శరీరంలో పేరుకున్న ఫ్యాట్ కరగడానికి చాలా కష్టం అవుతుంది. దీంతో చాలామంది బరువు పెరుగుతారు. బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి మన డైట్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సీజన్ కొన్ని హెల్తీ స్నాక్స్ మన డైట్‌లో చేర్చుకుంటే.. బరువును కంట్లోల్‌లో ఉంచడానికి సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. వీటిలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి మీ ఆకలని కంట్రోల్‌లో ఉంచుతాయి, కేలరీ ఇన్‌టేక్ తగ్గిస్తాయి. తద్వారా బరువు కంట్రోల్‌లో ఉంటుంది. అంతకాదా, బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి, రోజంతా మిమ్మల్ని యాక్టివ్‌గా ఉంచడానికీ తోడ్పడతాయి.?

వేయించిన శనగలు.. మీ బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి, బరువు తగ్గించుకోవడానికి.. వేయించిన శనగలు బెస్ట్ స్నాకింగ్ ఆప్షన్. సెనగల్లోని ప్రొటీన్, ఫైబర్ కలిసి నెమ్మదిగా జీర్ణం కావడంతోపాటు ఆకలికి సంబంధించిన హార్మోన్ శాతాన్ని తగ్గిస్తాయి. ఫలితంగా క్యాలరీల శాతం తగ్గడంతో సెనగల్ని తినేవాళ్లలో బరువుతోపాటు నడుం చుట్టుకొలత కూడా తగ్గిందని నిపుణులు అంటున్నారు. సెనగల్లోని ఫైబర్ మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. ఫైబర్ పొట్టలోని బ్యాక్టీరియాను ఆరోగ్యంగానూ ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌నీ తగ్గిస్తుంది.

బ్రెర్లీలు, యోగర్ట్.. యోగర్ట్‌లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది.. ఇది కణజాలాలను నిర్మించడానికి, మరమ్మత్తు చేయడానికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్ రిచ్ బెర్రీలను పెరుగులో యాడ్ చేసుకుని తింటే.. శరీరానికి అవసమైన విటమిన్లు, మినరల్స్ అందిస్తుంది. గట్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

డార్క్ చాక్లెట్.. డార్క్ చాక్లెట్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. రా కోకో పౌడర్, 80-90 శాతం డార్క్ చాక్లెట్ ఉన్నవే ఎంచుకోండి. ఇది చెడు కొవ్వును తగ్గించడమే కాదు రోగనిరోధక శక్తినీ పెంచుతుంది. రోజుకి 1 లేదా 2 క్యూబ్స్ తీసుకుంటే చాలు.









ఆల్మండ్ బటర్, యాపిల్ ముక్కలు.. యాపిల్స్‌లో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఫైబర్ మీ కడుపును నిండుగా ఉంచుతుంది, తద్వారా మీ అతిగా తినకుండా కంట్రోల్‌లో ఉంచుతుంది. ఇది మీరు బరువు పెరగకుండా సహాయపడుతుంది. ఆల్మెండ్ బటర్‌లోని ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరానికి మేలు చేస్తాయి.

వేయించిన నట్స్.. బాదం, వాల్‌నట్స్, జీడిపప్పులు, పిస్తా వంటి డ్రైఫ్రూట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. రోజూ గుప్పెడు వేయించిన డ్రై ఫ్రూట్స్ తింటే.. మీ కడుపు నిండుగా ఉంటుంది. ఈ గింజల్లోని ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు మీ బరువును కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గించి.. మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

ఉడకబెట్టిన చిలగడదుంపలు.. చిలగడ దుంపల్లో బీటా-కెరొటిన్, విటమిన్-ఈ, సి, బి-6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. వీటిల్లో గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఈ దుంపల్లో మనకి అవసరమైన ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది శరీర కణాల సామర్థ్యాన్ని పెంచి అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరాని మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా రోగ నిరోధక వ్యవస్థకు కీలకమైన తెల్లరక్తకణాల ఉత్పత్తికి సాయపడతాయి. వీటిలో ఉండే కెరొటెనాయిడ్స్ యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తూ రక్తంలో చక్కెర స్థాయిని, ఇన్సులిన్‌ను నియంత్రిస్తాయి. తద్వారా తిన్న పదార్థాలు కొవ్వుగా మారకుండా చేస్తాయి. ఇవి స్నాక్ రూపంలో తీసుకుంటే.. మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది.

# జాబ్ ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. ఈ 5 ఫుడ్స్ అసలు తినొద్దు..!

మీ డ్రీమ్ జాబ్ ఇంటర్వ్యూ కోసం మీరు చాలా బాగ రెడీ అయ్యారు. ఆ జాబ్ మీకే వస్తుంది అనే నమ్మకంతో ఉన్నారు. ఇంటర్వ్యూ చేసే వారి ఎదుట చాలా కాన్ఫిడెంట్‌గా కూర్చున్నారు. అంతా మీరు అనుకున్నట్లే జరుగుతుంది, ప్రతీది కరెక్ట్‌గా ఉంది అనుకునే సమయంలో.. మీ పొట్టలో గడబిడగా ఉన్నట్లు, కడుపులో నుంచి శబ్దాలు, నోటి నుంచి బ్రేవ్ మనే సౌండ్స్ వస్తే.. ఇంటర్వ్యూ చేసే వ్యక్తి మిమ్మల్ని వింతగా, ఆశ్చర్యంగా చూస్తూ ఉంటారు. ఈ పరిస్థితి మీకు ఎబ్బెట్టుగా అనిపించవచ్చు. మీరు ఇంటర్వ్యూకు వచ్చే ముందు తిన్న ఆహారం వల్ల ఈ వింత పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉంది.



ఇబ్బందికర పరిస్థితులను నివారించడానికి ఇంటర్వ్యూకు వెళ్లే ముందు పూర్తిగా నివారించాల్సిన కొన్ని ఆహారాలు ఉన్నాయి.



ఉల్లిపాయలు, వెల్లుల్లి.. ఉల్లిపాయలు, వెల్లుల్లి దాదాపు అన్ని వంటల్లో ఉంటాయి. అయితే, జాబ్ ఇంటర్వ్యూకు వెళ్లేటప్పుడు.. ఉల్లిపాయ, వెల్లుల్లి ఉన్న వంటకాలను తినకుండా ఉండటం మంచిది. ఈ రెండు ఆహారాలకు ఘాటైన వాసన ఉంటుంది, ఇవి నోటిద దర్వాసనకు కారణం అవుతాయి. మీ నోటి నుంచి దుర్వాసన వస్తే.. మిమ్మల్ని ఇంటర్వ్యూ చేసే వ్యక్తికి మీపై చెడు అభిప్రాయం కలుగిస్తుంది, మీరు శుభ్రంగా ఉండరనే అభిప్రాయం వారికి కలుగుతుంది. ఉల్లిపాయ, వెల్లుల్లి కడుపు ఉబ్బరం, కడుపులో అసౌకర్యం వంటి సమస్యలను కూడా కలిగిస్తాయి. ఒకవేళ మీరు ఇంటర్వ్యూకు ముందు వాటిని తిన్నా.. కచ్చితంగా బ్రష్ చేసుకోండి.



వేయించిన ఆహారం.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు వేయించిన ఆహారాన్ని నివారించండి. వేయించిన ఆహార పదార్థాల్లో.. నూనె ఎక్కువగా ఉంటుంది. ఇది అజీర్ణం, వికారం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అవి మీ కడుపులో రంబ్లింగ్ శబ్దాలను కూడా కలిగిస్తాయి, ఇది చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. మీ ఇంటర్వ్యూకు వెళ్లే ముందు కచోరీ, ఫ్రెంచ్ ఫ్రైస్, పకోడి వంటి ఫ్రైడ్ ఫుడ్స్ తినొద్దు.

కెఫిన్.. చాలామంది ఇంటర్వ్యూలో యాక్టివ్‌గా సమాధానాలు చెప్పడానికి, రిఫ్రెష్‌గా ఉండటానికి.. కాఫీ, టీ లాంటి కెఫిన్ డ్రింక్స్ తాగుతుంటారు. అయితే, ఇంటర్వ్యూకు వెళ్లే ముందు ఇవి తాగితే.. మీ ఏకాగ్రత దెబ్బతింటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని వాటికి పూర్తిగా దూరం పెట్టడం మంచిది.



షుగర్ ఫుడ్స్.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. స్వీట్స్, కేక్‌లు, డోనట్స్, చాక్లెట్స్, క్యాండీలు వంటి.. చక్కెర అధికంగా ఉండే ఫుడ్స్ తినొద్దు. ఇవి వికారం, వణుకుతున్న అనుభూతిని కలిగిస్తుంది. వాటికి బదులు ప్రొటీన్, ఫైబర్ రిచ్ ఫుడ్స్ తీసుకోండి. ఇవి మమ్మల్ని యాక్టివ్‌గా ఉంచుతాయి.



కార్బోనేటేడ్ డ్రింక్స్.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. కార్బోనేటేడ్ డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి. వీటిలో చక్కెరతో పాటు కార్బన్ డై ఆక్సైడ్ కూడా ఉంటుంది. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. దీనికారణంగా గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురవుతాయి.



# ఊరమాస్ లుక్

నారీ నారీ నడుమ మురారి' విజయంతో జోరుమీదున్న టాలీవుడ్ హీరో శర్వానంద్, తన తదుపరి చిత్రం 'భోగి' కోసం పూర్తి స్థాయిలో మాస్ అవతారమెత్తారు. సంపత్ నంది దర్శకత్వంలో 1960ల నాటి తెలంగాణ–మహారాష్ట్ర సరిహద్దు నేపథ్యంలో సాగే ఈ పీరియడ్ యాక్షన్ డ్రామాలో పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. శర్వా తన కెరీర్‌లో ఎన్నడూ లేని విధంగా మాస్ లుక్ లో సర్ప్రైజ్ చేశారు. ఫస్ట్ లుక్ తో పాటుగా విడుదల తేదీని కూడా చిత్ర బృందం అధికారికంగా వెల్లడించింది.

'భోగి' ఫస్ట్ లుక్‌తో శర్వానంద్ అందర్నీ ఆశ్చర్యపరిచారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా రగ్డ్ గెటప్ లో డిఫరెంట్ లుక్‌లో కనిపించారు. ఇప్పటివరకూ ఎక్కువగా పక్కింటి అబ్బాయి తరహా రోల్స్ తో ఆకట్టుకున్న శర్వా.. ఇప్పుడు కంప్లీట్ గా మేకోవర్ అయ్యారు. ఎవరూ ఊహించని రీతిలో కోర మీసాలతో వీర ఊరమాస్ లుక్ లోకి మారిపోయారు. అతడు గంగ అనే పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ పోస్టర్ ఆసక్తికరంగా ఉండటమే కాదు, సినిమాపై అభిమానుల్లో అంచనాలను రెట్టింపు చేస్తోంది.

శర్వానంద్ కి ఫ్యామిలీ హీరో, లవర్ బాయ్ ఇమేజ్ ఉంది. అప్పట్లో మాస్ ఇమేజ్ కోసం ట్రై చేసినా ఆ సినిమాలు పెద్దగా వర్కౌట్ కాలేదు. చాలాకాలం తర్వాత మళ్లీ ఇప్పుడు 'భోగి' చిత్రంతో మాస్ బాట పడుతున్నారు. ఇంటెన్స్ ఫస్ట్ లుక్, మెడలో తాయిత్తు, చేతిలో కత్తి పట్టుకోవడాన్ని చూస్తుంటే.. ఈసారి మాస్ అండ్ ఇంటెన్స్ యాక్షన్ డ్రామాతో రాబోతున్నట్లు అర్థమవుతోంది. సంపత్ నంది కూడా చాలా గ్యాప్ తర్వాత తనకు అచ్చొచ్చిన జోనర్‌లోనే ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.

# నందిపాటి కామెంట్స్



శివాజీ, లయ జంటగా నటిస్తున్న 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సినిమా ప్రమోషన్లలో నిర్మాత వంశీ నందిపాటి కీలక వ్యాఖ్యలు చేశారు. లయకు గతంలో అనేక నంది అవార్డులు వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఆమె నందుల్ని పందుల్లా పెంచిందని చెప్పుకునేవాళ్లని వ్యాఖ్యానించారు. ఒక గౌరవప్రదమైన రాష్ట్ర స్థాయి అవార్డును పందులతో పోల్చడం పట్ల సినీ అభిమానులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. లయను ప్రశంసించే క్రమంలో నంది పురస్కారాలను అగౌరవపరిచారని సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి.

'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సినిమాని వంశీ నందిపాటి, బన్నీ వాస్ కలిసి తమ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. మంగళవారం రాత్రి నిర్వహించిన ఈవెంట్‌లో వంశీ మాట్లాడుతూ.. "ఇంట్లో మా ఆవిడతో కంటే మీడియాతోనే ఎక్కువగా ఉంటున్నాను. ప్రతీ రోజు ఏదొక ఈవెంట్‌తో బ్యాక్ టూ బ్యాక్ కలుస్తున్నాను. మీరు కూడా ఫ్యామిలీలో భాగం కాబట్టి, అందుకు హ్యాపీగా ఫీల్ అవుతున్నాను. 'మిస్సమ్మ', 'అదిరిందయ్యా చంద్రం', 'టాటా బిర్లా మధ్యలో లైలా' సినిమాలతో మనందరినీ అలరించిన హిట్ పెయిర్ శివాజీ–లయ ఇప్పుడు ఈ చిత్రంతో మరోసారి మన ముందుకు రాబోతున్నారు" అని చెప్పారు.

"శివాజీ, లయ.. ఇద్దరినీ చుస్తుంటే నాకు కుళ్లుగా ఉంది. ఎందుకంటే ఆ సినిమాలు వచ్చినప్పుడు నేను పిల్లోడిని. కానీ ఇప్పుడు నాకు మీసాలు గడ్డాలు నెరిసిపోయాయి. వాళ్లు మాత్రం అలానే ఉన్నారు. లయ గారు నా ఫేవరెట్ హీరోయిన్. ఇది ఆమెకు కంబ్యాక్. నా అభిమాన నటి సినిమాతో అసోసియేట్ అయినందుకు నాకు చాలా హ్యాపీగా ఉంది. ఇప్పుడు నో కటౌట్స్. మేడం కోసం ప్రాణాలు కూడా ఇచ్చేస్తా. 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' ఒక మంచి ఫ్యామిలీ థ్రిల్లర్ ఎంటర్టైనర్. ఈటీవీ విన్ సినిమా అంటే ఒక ట్రేడ్ మార్క్ ఉంటుంది. ఇది కూడా అలాంటి సినిమానే. ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నందుకు హ్యాపీగా ఉంది"

# రాజమౌళి సినిమాలో..

శ్రీ విష్ణు, నయన్ సారిక జంటగా 'విష్ణు విన్యాసం'తో అలరించబోతున్నారు. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మించారు. ఈనెల 27న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ నయన్ సారిక మీడియాతో ముచ్చటించారు.

ఇందులో నా పాత్ర చాలా డిఫరెంట్ ఉంటుంది. నా క్యారెక్టర్‌కి చాలా షేడ్స్ ఉంటాయి. కొంచెం ఫీమేల్ డామి నేటింగ్‌గా ఉంటుంది. ఫస్ట్ ఆఫ్‌లో అబ్బాయిలకి కాస్త చిరాకు కలిగిస్తుంది. కానీ దానికి కారణం ఏమిటో సెకండ్ హాఫ్‌లో రివీల్ అయిన తర్వాత ఆ క్యారెక్టర్‌ని అందరూ అర్థం చేసుకొని, ఇష్టపడతారు. టీజర్‌లో నా క్యారెక్టర్ కాస్త బోల్డ్‌గా కనిపించింది. టీజర్‌లో చూసిన కొన్ని సీన్స్ క్యారెక్టర్ కోసం, కథ కోసం చాలా ఇంపార్టెంట్. ఇందులో మనీషా అనే క్యారెక్టర్‌లో కనిపిస్తాను. తను జీవితంలో చాలా బాధలు ఎదుర్కొన్న అమ్మాయి. ఒక పాయింట్ వచ్చిన తర్వాత జీవితాన్ని హాయిగా బతకాలనుకునే అమ్మాయి. నేను కాలేజీలో ఫ్యాకల్టీగా కనిపిస్తాను. విష్ణు క్యారెక్టర్ కూడా అదే. ఇద్దరు లెక్చరర్స్ మధ్య జరిగే ప్రేమ కథ. స్టూడెంట్స్, యూత్ చాలా బాగా కనెక్ట్ అవుతారు. 'గంగం గణేశా, ఆరు, క' లాంటి వరుస విజయాలు రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఈ సినిమా కూడా నాకు మరింత మంచి పేరు తీసుకొస్తుంది. శ్రీ విష్ణుతో పనిచేయడం వెరీ ఫన్ జర్నీ. డైరెక్టర్ మారుతి చాలా టాలెంటెడ్. నిర్మాతలు చాలా ప్యాషన్‌తో ఈ సినిమా చేశారు. ప్రతి విషయంలో సపోర్ట్ చేశారు. రధన్ అద్భుతమైన పాటలు ఇచ్చారు. అలాగే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా చాలా బాగుంటుంది. నాకు రాజమౌళి సినిమాలో పనిచేయాలని ఉంది. అదే నా డ్రీమ్ ప్రాజెక్ట్. ప్రస్తుతం 'రాకాస' సినిమా చేస్తున్నాను. అది ఫాంటసీ కామెడీ. అలాగే 'గోల్డెన్ స్టార్ గణేష్'తో ఒక కన్నడ సినిమా చేస్తున్నాను. నేను ఏ పాత్ర చేసినా అది కచ్చితంగా భిన్నంగా ఉండాలని ఆశిస్తాను.



# ప్రధాని శుభాకాంక్షలు



విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల వివాహం మరో రోజులో (గురువారం) ఉదయ్‌పూర్‌లో జరుగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే నూతన వధూవరులు, సమీప బంధువులు ఇప్పటికే కల్యాణ వేదికకు చేరుకోగా సినీ, రాజకీయ సెలబ్రిటీలు ఒక్కొక్కరే అక్కడకు చేరుకుంటున్నారు. హల్దీ, సంగీత్ వంటి వరుస సెలబ్రేషన్స్‌తో ఫుల్ బిజీగా ఉన్నారు. అయితే.. విజయ్, రష్మిక వివాహం సందర్భంగా ప్రధాని మోదీ ఈ జంటకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ లేఖలో.. శ్రీమతి మాధవి గారు, గోవర్ధన్ రావు దేవరకొండ గారు మీరు పంపిన వివాహ ఆహ్వానం అందిందని అంటూ, దేవరకొండ, మందన్న కుటుంబాలకు అభినందనలు తెలిపారు. ఇన్నాళ్లు తెరపై అలరించారని, ఇకపై విజయ్, రష్మిక జీవితాల్లో ఒక కొత్త అధ్యాయం ఆరంభం అవుతున్నదని, వారు కలకాలం కలసి ఉండాలని, పరస్పర ప్రేమ, ఆలోచనతో బాధ్యతలను పంచుకుని, ఒకరినొకరు అర్థం చేసుకుని, బలాలను తెలుసుకుని, భాగస్వాములుగా జీవన ప్రయాణం కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా వధూవరులకు, కుటుంబ సభ్యులకు నా ఆశీర్వాదాలు, శుభాకాంక్షలు అంటూ వ్రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

# మరిచిపోతున్న ఆడియన్స్



స్టార్ హీరోలు సినిమాకి .. సినిమాకి మధ్య గ్యాప్ ఎక్కువ తీసుకున్నప్పటికీ ఆ సినిమా కోసం అభిమానులు వెయిట్ చేస్తూ ఉంటారు. స్టార్ డమ్ ఉన్నప్పటికీ, హీరోయిన్స్ విషయంలో మాత్రం ఈ సూత్రం వర్తించదు. ఎంత క్రేజ్ ఉన్నప్పటికీ, హీరోయిన్స్ వరుస సినిమాలు చేయకపోతే మాత్రం వాళ్లను మరిచిపోయే అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. కొత్త హీరోయిన్స్ కి తమ అభిమానాన్ని కేటాయిస్తుంటారు.

ఆడియన్స్ అలా మరిచిపోకుండా ఉండటం కోసం ఏదో ఒక సినిమా చేస్తూ కెరియంను నెట్టుకొచ్చే హీరోయిన్స్ చాలామందే ఉన్నారు. అయితే శ్రుతి హాసన్ మాత్రం కెరియర్‌ను లైట్ తీసుకుని చాలా కాలమైనట్టుగా అనిపిస్తుంది. ఎందుకంటే ఒకదాని తరువాత ఒకటిగా ప్రాజెక్టులు లైన్లో పెట్టినట్టుగా మనకి కనిపించదు. తనకి తోచిన సినిమాలు చేసుకుంటూ వెళుతోందంతే. ప్రస్తుతం ఆమె చేతిలో 'సలార్' సీక్వెల్ తో పాటు, దుల్కర్ జోడిగా 'ఆకాశంలో ఒక తార' .. విజయ్ సేతుపతి సరసన 'ట్రైన్' కనిపిస్తున్నాయంతే.

నిజానికి ఆమె ఈ ప్రాజెక్టులు చేస్తుండబట్టి చాలా కాలమే అవుతోంది. 'వీరసింహారెడ్డి' .. 'వాల్తేర్ వీరయ్య' .. 'సలార్' సినిమాలు అనుకోకుండా ఒకే ఏడాదిలో పడ్డాయి. 2023 తరువాత ఆమె చేసిన సినిమా 'కూలీ' మాత్రమే. 2025లో వచ్చిన ఈ సినిమాలో ఆమె రజనీ కూతురు పాత్రలో నటించింది. ఈ ఒక్క సినిమా పడకపోతే, శ్రుతి హాసన్‌ను మరిచిపోయేవారే అనుకునేవారు లేకపోలేదు. ఇక ఈ ఏడాదిలో ఆమె సినిమాలలో ఏమేం పలకరిస్తాయో .. ఆమె క్రేజ్‌ను ఎంతవరకూ పట్టి ఉంచుతాయనేది చూడాలి.

# జడలురో.. హడలురో!



నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ 'ది ప్యారడైజ్'. ఇందులో కయాదు లోహర్ హీరోయిన్ గా నటిస్తుండగా.. మంచు మోహన్ బాబు విలన్ పాత్ర పోషిస్తున్నారు. రాఘవ్ జుయల్, సంపూర్ణేష్ బాబు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. మంగళవారం (ఫిబ్రవరి 24) నాని పుట్టిన రోజు సందర్భంగా 'ఆయా షేర్' అనే ఫస్ట్ సింగిల్ లాంచ్ చేశారు.

ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్ పెద్ద రచ్చే చేశాయి. ఈ క్రమంలో తాజాగా మంగళవారం నాని జన్మదినం కావడంతో ది ప్యారడైజ్ సినిమా నుంచి షేర్ రాకను సూచిస్తూ ఆయా షేర్ అంటూ సాగే హుషారైన పాటను విడుదల చేశారు. కాసర్ల శ్యామ్ ఈ గీతానికి సాహిత్యం అందించగా అనిరుధ్ రవిచందర్ సంగీతంలో తెలంగాణ జానపద గాయకులు అద్దుల జంగి రెడ్డి, అర్జున్ చాండీ, ఆకునూరి దేవయ్య ఆలపించారు.

జడలతో కూడిన హెయిర్ స్టైల్, గడ్డంతో నాని రగ్గడ్ లుక్ ఆకట్టుకున్నాయి. ఇక ఈ పాటను స్లమ్‌లో అనేక మంది జనాల మధ్య హీరోను ఎలివేట్ చేస్తూ సాగగా పాట మధ్యలో నాని స్టెప్పులతో అదరగొట్టాడు. పాట కూడా కొత్తగా ఉండి నాని అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది.

కాగా పాట రిలీజ్ అయిన నిమిషాల్లోనే 10 మిలయన్స్‌కు పైగా వ్యూస్ దక్కించుకుని కొత్త రికార్డులు సృష్టిస్తోంది. కాగా పాటలో నాని అసాంతం రెండు జడలతోనే కనిపించడంతో మనం నానినే చూస్తున్నామా లేక మరెవరోనా అనే ఫన్నీ కామెంట్లు నెటిజన్ల నుంచి వస్తున్నాయి. ఇంకెందుకు ఆలస్యం మీరూ ఈ పాటపై ఓ లుక్ వేయండి.



# పట్టించుకోని అదృష్టం!

ఎవరు ఏ రంగాన్ని ఎంచుకున్నప్పటికీ, అందులో రాణించాలంటే ప్రతిభ ఉండాలి. టాలెంట్ ఒక్కటి ఉంటే సరిపోతుందా అంటే, కొంచెం అదృష్టం కూడా ఉండాలనుకోండి అనే సమాధానం వస్తుంది. అదృష్టం అనే విషయంలో ఎవరి అభిప్రాయాలు వాళ్లకి ఉంటాయి. కాకపోతే అదృష్టం అనే దాని గురించి అప్పుడప్పుడు నమ్మవలసి వస్తుంటుంది. అందుకు కారణాలు .. కళ్లముందు కనిపించేవే అని చెప్పాల్సి ఉంటుంది. ఆశించినస్థాయిలో గుర్తింపు రానప్పుడు .. విజయాలు అందనప్పుడు .. అదృష్టం లేదని చెప్పుకుంటూ ఉంటారు. అలాంటి అదృష్టాన్ని వెతికి పట్టుకునే పనిలో ఉంటారు.

ప్రస్తుతం భాగ్యశ్రీ బోర్సే అదే పనిలో ఉందని అంటున్నారు. ఇప్పుడున్న కథానాయికలలో గ్లామరస్ బ్యూటీ ఎవరంటే కుర్రకారు ఠకీమని చెప్పే మాట భాగ్యశ్రీ బోర్సే. తుమ్మెదల్లాంటి కళ్లతో మనసులు దోచే ఈ సుందరికీ ఇంతవరకూ హిట్టు పడలేదు. ఆమె అభిమానులు బెంగపెట్టుకోవడంలోని అసలు కారణం ఇదే. ఈ నేపథ్యంలో ఆమె అఖిల్ సరసన నాయికగా 'లెనిన్' సినిమా చేస్తోంది. మురళీ కిశోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను, అన్నపూర్ణ – సితార సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'మే'లో ఈ సినిమాను విడుదల చేసే ఆలోచనలో ఉన్నారు. తమన్ సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. భాగ్యశ్రీ గ్లామర్ ఈ సినిమాకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలుస్తుందని అంటున్నారు. ఈ సినిమాతోనైనా ఆమెకి అదృష్టం కలిసొస్తుందేమో చూడాలి మరి.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.